


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 20 నవంబరు 2021 సంపుటి : 03 సంచిక : 92 పేజీలు : 4 వెల : రూ 3-00


## మూడు సాగు చట్టాలు రద్దు

ప్రధాని మోడీ ప్రకటన

న్యూఢిల్లీ కేంద్రం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్టు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోడీ.. కొత్త సాగు చట్టాలను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ శీతాకాలంలోనే జరిగే లోక్సభ సమావేశాల్లో వాటికి సంబంధించిన బిల్లు పెడతామన్నారు. రైతులను ఇబ్బంది పెట్టి ఉంటే క్షమించాలని అయన కోరారు. మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించారు. బీజేపీ ప్రభుత్వం తెచ్చిన మూడు సాగు చట్టాలను రైతులు ఆమోదించలేదు. వారి నుంచి వ్యతిరేకత వచ్చింది. అందుకే మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంటున్నామని అయన అన్నారు. ప్రధాని మోడీ ప్రకటనతో దేశ వ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.కాగా,



కేంద్రం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలపై దేశవ్యాప్తంగా రైతులు వ్యతిరేకించారు. ముఖ్యంగా పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ తో పాటు ఉత్తర భారతంలో పలు రాష్ట్రాల్లో ఈ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమించారు. ఢిల్లీ శివార్లలో పంజాబ్ రైతులు ఏడాదికి పైగా నిరవధికంగా ఆందోళన కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గురునానక్ జయంతి సందర్భంగా మోదీ కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది ఉత్తరప్రదేశ్,పంజాబ్ తోపాటు పలు రాష్ట్రాలకు అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో వ్యవసాయ చట్టాలపై ప్రధాని మోదీ ప్రకటన చేయడం విశేషం.

## మా అమ్మ, చెల్లెలు, బాబాయ్ గురించి చంద్రబాబే మాట్లాడారు: సీఎం జగన్



అమరావతి: ఏపీ అసెంబ్లీ సమావేశాలు రెండు రోజు సమావేశంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగించారు. చంద్రబాబు, టీడీపీ నేతల హైడ్రామాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఎలా పోయినా చంద్రబాబుకు పట్టదు.. తన రాజకీయ అజెండానే ఆయనకు ముఖ్యం అని అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. "ప్రతీ అంశాన్ని చంద్రబాబు రాజకీయం చేస్తారు. చంద్రబాబు ఫ్రస్ట్రేషన్‌లో ఉన్నారనే విషయం రాష్ట్ర ప్రజలందరికి తెలుసు. నేను సభలోకి వచ్చేసరికి చంద్రబాబు ఎమోషనల్‌గా మాట్లాడుతున్నారు. చంద్రబాబు సంబంధంలేని విషయాలు తీసుకువచ్చి.. రెచ్చగొట్టారు. కానీ విపక్షాలు ఎన్ని కుట్రలు చేసినా.. దేవుడి ఆశీస్సులు.. ప్రజల దీవెనలు ఉన్నంత కాలం మమ్మల్ని ఎవ్వరు కూడా అడ్డుకోలేరు" అని తెలిపారు. "కుప్పం ప్రజలు కూడా చంద్రబాబును వ్యతిరేకించారు. శాసనమండలిలో కూడా టీడీపీ బలం పూర్తిగా పడిపోయింది. మండలి ఛైర్మన్‌గా దళితుడు, నా సోదరుడు మోషేన్‌రాజు ఈ రోజు బాధ్యతలు తీసుకుంటున్నారు. సభలో చంద్రబాబు కుటుంబ సభ్యుల గురించి ప్రస్తావన లేదు. మా అమ్మ, చెల్లెలు, బాబాయ్ గురించి చంద్రబాబే మాట్లాడారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5లాంటి మీడియా వ్యవస్థలు నాకు లేవు. తప్పుడు వార్తలు పదేపదే చెప్తే నిజం అవుతుందని అనుకుంటున్నారు. చంద్రబాబు కళ్లల్లో నీళ్లు లేకపోయినా నీళు వచ్చాయని డ్రామా చేశారు" అన్నారు సీఎం జగన్. "మా చిన్నాన్న గురించి చంద్రబాబు మాట్లాడతాడు.. నా నాన్న తమ్ముడు నా చిన్నాన్న. ఒక కన్ను మరో కన్నును ఎందుకు పొడుచుకుంటుంది. నా చిన్నాన్నను ఎవరైనా ఏదైనా చేసుంటే వారే చేసుండాలి. వంగవీటి రంగ హత్య, మాధవరెడ్డి హత్య, చంద్రబాబు హయాంలోనే జరిగాయి. మల్లెల బాబ్జీ తన సూసైడ్ నోట్‌లో కూడా రాశారు" అని సీఎం జగన్ తెలిపారు. "వ్యవసాయంపై సభలో చర్చ సందర్భంగా విపక్షాలు లేకపోవడం బాధాకరం. ప్రతిపక్షం అంటే సూచనలు, సలహాలు ఇవ్వాలి. రైతు సంక్షేమం కోసం చాలా పథకాలు తీసుకువచ్చాం. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాం. గత ప్రభుత్వం మహిళలు, రైతులకు ఇచ్చిన హామీలను నేరవేర్చలేదు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని నేరవేర్చాం" అని సీఎం జగన్ తెలిపారు.

## మోదీకి హృదయపూర్వక కృతజ్ఞతలు: పవన్ కల్యాణ్

అమరావతి: గత పార్లమెంట్ సమావేశాలలో ఆమోదం పొందిన మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించడం శుభపరిణామమని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తరఫున, రైతుల తరఫున ప్రధానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని రూపొందించిన ఈ చట్టాలు రైతుల ఆమోదం పొందలేకపోవడంతో రానున్న పార్లమెంట్ సమావేశాలలో ఈ చట్టాలను ఉపసంహరిస్తామని ప్రకటించడం ఆయనలోని రాజనీతిజ్ఞతను తెలుపుతోందన్నారు. గురునానక్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని ఆద్యంతం పరిశీలిస్తే జనవాక్కును శిరోధార్యంగా భావించినట్లుగా మనకు అవగతం అవుతుందని పవన్ అన్నారు. ఏడాదిగా రైతులు చేసిన పోరాటానికి ఒక ఫలప్రదమైన ముగింపు ఆవిష్కృతం కావడం ఒక శుభపరిణామమన్నారు. ఎండనక వాననకా ఏడాదిపాటు ఈ ఉద్యమాన్ని నడిపి, చివరికి సుప్రీంకోర్టుకు వెళ్లిన రైతులు, రైతు నాయకులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నానన్నారు. పోరాటం చేస్తే సాధించలేనిది ఏది లేదని రైతుల ఉద్యమం మరోసారి నిరూపించిందని పవన్ వ్యాఖ్యానించారు.

## ఏపీ శాసన మండలి ఛైర్మన్‌గా మోషేన్‌రాజు



అమరావతి: ఏపీ శాసనమండలి ఛైర్మన్‌గా కొయ్యే మోషేన్‌రాజు బాధ్యతలు స్వీకరించారు. మోషేన్‌రాజును ఛైర్‌వద్దకు తీసుకొచ్చిన సీఎం వైఎస్ జగన్.. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మోషేన్‌రాజు నిబద్ధత గల రాజకీయ నాయకుడు అని సీఎం అన్నారు. ఈ సందర్భంగా మోషేన్‌రాజుకు మంత్రులు, ఎమ్మెల్సీలు అభినందనలు తెలిపారు.వైఎస్సార్ కుటుంబం ఎంతో మంది సామాన్యులను ఉన్నతస్థాయికి తీసుకొచ్చిందని.. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సీఎం జగన్ సముచిత స్థానం కల్పిస్తున్నారని మోషేన్‌రాజు అన్నారు. దళితుడిని ఉన్నతస్థాయిలో కూర్చొబెట్టిన ఘనత సీఎం జగన్‌దని ఆయన పేర్కొన్నారు. ఈ స్థాయికి వస్తానని అనుకోలేదు. ఎప్పుడూ వైఎస్సార్ కుటుంబంతో ఉండేందుకు ఇష్టపడతానన్నారు. రాజకీయాలకు కులం, డబ్బు అవసరం లేదు. ప్రజల విశ్వాసం ఉంటే చాలని నమ్మిన నాయకుడు వైఎస్ జగన్ అని మోషేన్ రాజు అన్నారు.

కొయ్యే మోషేన్ రాజు ప్రస్థానమిది..

జననం: 1965, ఏప్రిల్ 10

తల్లిదండ్రులు: కొయ్యే సుందరరావు, మరియమ్మ

స్వగ్రామం: పశ్చిమ గోదావరి జిల్లా

భీమవరంలోని గునుపూడి

విద్యాభ్యాసం: డిగ్రీ

గతంలో చేపట్టిన పదవులు

1987 నుంచి వరుసగా నాలుగుసార్లు మునిసిపల్ కౌన్సిలర్‌గా, రెండుసార్లు ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు.

ఏపీసీసీ ఎస్సీ, ఎస్టీ సెల్ ప్రత్యేక ఆహ్వానితుడిగా, కాంగ్రెస్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శిగా, యూత్ కాంగ్రెస్ భీమవరం పట్టణ అధ్యక్షుడిగా వివిధ పదవులు నిర్వహించారు.


కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ ఆ పదవికి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్టీకి మోషేన్ రాజు సేవలను గుర్తించిన సీఎం జగన్ గవర్నర్ కోటాలో ఆయనను ఎమ్మెల్సీ చేశారు.

## అసెంబ్లీలో వ్యవసాయంపై వాడీ వేడి చర్చ

వ్యక్తిగత దూషణలకు నేతలు


సీఎంగానే అసెంబ్లీలోకి అడుగుపెడతా- చంద్రబాబు

విజయవాడ, నవంబర్ 19, (న్యూస్ పల్స్)ఏపీ అసెంబ్లీలో తీవ్ర వాగ్వాదం జరిగింది. వ్యవసాయంపై చర్చ వ్యక్తిగత విమర్శలకు దారితీసింది. అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యుల మధ్య కామెంట్లు, కౌంటర్లు నడిచాయి. అంబటి రాంబాబు, చంద్రబాబు మధ్య వాగ్వాదం నడిచింది. ఇరు వైపుల నుంచి పెద్దయెత్తున నినాదాలు చేశారు. అరగంటకు పైగా ఈ గొడవే కొనసాగింది. సభలో పరిణామాలపై చంద్రబాబు తీవ్ర మనస్తాపం చెందారు. అసెంబ్లీ సమావేశాల నుంచి చంద్రబాబు వాకౌట్ చేశారు. తన పరువునే కాకుండా, కుటుంబ పరువును తీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ అసెంబ్లీ నుంచి బయటకు వెళ్లిపోయారు. సభ్యులకు నమస్కరిస్తూ



సభ నుంచి నిష్క్రమించారు. సభలో తన భార్య గురించి మాట్లాడటంపై పార్టీ ఎమ్మెల్యేల భేటీలో తీవ్ర ఎమోషనల్ అయిన బాబు.. కన్నీళ్లు పెట్టుకున్నారు. సభలో తన కుటుంబం గురించి మాట్లాడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత సవాల్ చేశారు. మళ్లీ గెలిచిన తర్వాతే అసెంబ్లీకి వస్తానని శపథం చేశారు. ముఖ్యమంత్రిగానే సభలో అడుగుపెడతానన్నారు.చంద్రబాబు నాయుడు కుటుంబంపై తాను ఎలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయలేదని వైసీపీ ఎమ్మెల్యే అంబటి రాంబాబు అన్నారు. ఏపీ అసెంబ్లీలో తీవ్ర వ్యక్తిగత ధూషణల అనంతరం.. తన భార్యపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారంటూ అంబటి రాంబాబుపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. తనను మంత్రులు, వైసీపీ సభ్యులు అవమానిస్తున్నారని, తాను ముఖ్యమంత్రి అయ్యాకే తిరిగి సభకు వస్తానంటూ ఆయన సభ నుంచి వెళ్లిపోయారు.సభలో చోటుచేసుకున్న పరిణామాలపై స్పందించిన అంబటి రాంబాబు.. చంద్రబాబు నాయుడు చివరి అస్త్రంగానే సింపతీకార్డు ప్రయోగిస్తున్నారని ఎద్దేవా చేశారు. మాధవరెడ్డి పేలుడు ఘటనలో మరణించారని, దీని వెనుక చంద్రబాబు ప్రమేయముందన్న పుకార్లు ఉన్నాయని అన్నారు. సభలో ఈ అంశం మీద కూడా చర్చించాలని తాను అన్నట్లు పేర్కొన్నారు. అయితే తాను చంద్రబాబు భార్య మీద ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే సభకు వస్తానని శపథం చేస్తున్నారని.. ఆయన ఎప్పటికి సీఎం కావాలంటూ ఎద్దేవా చేశారు.

## ఒప్పందాల ఉల్లంఘనకు చైనా జవాబు చెప్పాలి : జైశంకర్



న్యూఢిల్లీ : భారత్-చైనా మధ్య సంబంధాలు గతుకుల రహదారిలో ఉన్నాయని విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్ అన్నారు. ఒప్పందాలను ఉల్లంఘిస్తూ కొన్ని చర్యలను చైనా చేపట్టిందని, అందుకు ఆ దేశం వద్ద ఇప్పటికీ విశ్వసనీయమైన వివరణ లేదని అన్నారు. ద్వైపాక్షిక సంబంధాలను ఎక్కడికి తీసుకెళ్లాలనుకుంటున్నదీ చైనా నాయకత్వమే చెప్పాలన్నారు. సింగపూర్‌లో జరిగిన "గ్రేటర్ పవర్ కాంపిటీషన్ : ది ఎమర్జింగ్ వరల్డ్ ఆర్డర్" చర్చా కార్యక్రమంలో ఓ ప్రశ్నకు సమాధానంగా జైశంకర్ మాట్లాడుతూ, భారత్-చైనా సంబంధాల్లో ప్రస్తుత పరిస్థితి గురించి చైనా నాయకత్వానికి ఏదైనా సందేహం ఉన్నట్లు తాను భావించడం లేదని చెప్పారు. తన వల్ల సక్రమంగా జరగనిది ఏమిటో కూడా ఆ దేశ నాయకత్వానికి తెలుసునని తెలిపారు. తాను చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతోఅనేకసార్లు సమావేశమయ్యానని తెలిపారు. తాను అత్యంత స్పష్టంగా, సమంజసంగా మాట్లాడానని చెప్పారు. అటువైపు నుంచి స్పష్టత లేదన్నారు. తూర్పు లడఖ్‌లో చైనాతో ఘర్షణలను పరోక్షంగా ప్రస్తావిస్తూ, భారత్-చైనా మధ్య అమలవుతున్న ఒప్పందాలను ఉల్లంఘిస్తూ చైనా కొన్ని చర్యలు చేపట్టినందువల్ల ఇరు దేశాల మధ్య సంబంధాలు గతుకుల రహదారిలో నడుస్తున్నాయని చెప్పారు. ఈ ఉల్లంఘనలకు ఇప్పటికీ చైనా వద్ద సరైన, విశ్వసనీయమైన వివరణ లేదన్నారు. తూర్పు లడఖ్‌లో భారత్-చైనా ఘర్షణలు గత ఏడాది మే 5న ప్రారంభమయ్యాయి. గత ఏడాది జూన్ 15న గాల్వన్ లోయలో ఇరు దేశాల సైనికులు తలపడ్డారు. ఇరు దేశాలు క్రమంగా తమ సైనిక, ఆయుధ సామర్థ్యాలను పెద్ద ఎత్తున మోహరించాయి. అనేక దఫాల చర్చల అనంతరం ఈ ఏడాది ఫిబ్రవరిలో ఇరు దేశాల సైన్యాలు పాంగాంగ్ సరస్సు ఉత్తర, దక్షిణ తీరాల నుంచి వెనుకకు వెళ్ళాయి. ఇరు దేశాలు గోగ్రా ప్రాంతం నుంచి తమ సైన్యాలను ఆగస్టులో ఉపసంహరించుకున్నాయి.

## మోదీ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం: సోమిరెడ్డి

అమరావతి: మూడు వ్యవసాయ బిల్లులను ఉపసంహరించుకుంటున్నట్లు కేంద్రం ప్రకటించడాన్ని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయ బిల్లులను ఉపసంహరించుకుంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం శుభపరిణామమన్నారు. రాజకీయాల్లో కానీ, ప్రభుత్వాధినేతల్లో కానీ పట్టువిడుపులు ఉండాలనేందుకు ఇదొక నిదర్శనమన్నారు.

## బాబు నిన్న చర్చించాడు.. నేడు అమలు చేశాడు: కొడాలి నాని



అమరావతి: అసెంబ్లీ నుంచి చంద్రబాబు బాయికాట్ హైడ్రామాపై మంత్రి కొడాలి నాని స్పందించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. 'ఇదంతా ముందస్తుగా రచించుకున్న వ్యూహంలో భాగమే. ఇకపై అసెంబ్లీకి వెళ్లకుండా ఏం చేయాలనేది గురువారం సాయంత్రమే పార్టీ నేతలతో చర్చించుకొని దానిని యథాప్రకారంగా నేడు అమలు చేశారు. ఈ విషయంపై మాకు ముందస్తు సమాచారం ఉంది. మంత్రి బొత్స సత్యనారాయణతో కూడా ఇప్పటిదాకా అదే విషయంపై మాట్లాడుతున్నా. చంద్రబాబు అసెంబ్లీ నుంచి వెళ్లిపోతున్నారు అని బొత్స సత్యనారాయణ నాతో చెప్తున్నారు. అంతలోనే చంద్రబాబు తన ప్లాన్‌ను పక్కాగా అమలు చేస్తూ సీఎం అయ్యేదాకా అసెంబ్లీలో అడుగుపెట్టనంటూ మొసలి కన్నీరు కారుస్తూ అసెంబ్లీని బాయ్‌కాట్ చేశారు. బాబు హయాంలో జరిగిన వంగవీటి మోహనరంగా, ఎలిమినేటి మాధవరెడ్డి హత్యల గురించి చర్చిద్దామంటే ఎందుకు స్పందించడం లేదు. ఇప్పుడు వ్యవసాయశాఖ మీద చర్చ జరుగుతోంది. దాని గురించి మాట్లాడమంటే నా కుటుంబ సభ్యుల గురించి మాట్లాడారు. నా భార్యను అవమానించారంటూ మాట్లాడటం ఏమైనా సంబంధం ఉందా?. అసెంబ్లీ నుంచి వెళ్లిపోవాలనే ఆలోచనతోనే ఈ డ్రామా మొదలెట్టారు. అధికారం కోసం, రాజకీయ అవసరాల కోసం చంద్రబాబు ఎంతకైనా దిగజారే వ్యక్తి.

## సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఉండే సంస్కారం ఇదేనా: పరిటాల సునీత

గుంటూరు: వైసీపీ ప్రభుత్వంపై మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు గుప్పించారు. వ్యక్తిగతంగా విమర్శించే హక్కు ఏ ఒక్కరికి లేదని ఆమె అన్నారు. 40 ఏళ్ల రాజకీయ సుదీర్ఘ అనుభవం ఉన్న వ్యక్తిపై ఇన్ని అబాండాలు వేస్తుంటే సీఎం జగన్ మోహన్ రెడ్డి వెకిలి నవ్వులు నవ్వుతున్నాడని సునీత మండిపడ్డారు. సీఎం జగన్ మోహన్ రెడ్డికి ఉండే సంస్కారం ఇదేనా అని పరిటాల సునీత ప్రశ్నించారు. వివేక హత్య గురించి మాట్లాడతారేమోనని ఈ విధంగా మాట్లాడారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.



# సంపాదకీయం

శనివారం 20 నవంబరు 2021

## పోల్ మేనేజ్ మెంట్ ప్రజాస్వామ్యానికి ప్రమాదం

1994 వరకూ ఎన్నికలు బాగానే ఉండేవి. అభ్యర్థులు, పార్టీలు విస్తృతంగా ప్రచారం చేసుకునేవారు. అభిమానులు ప్రచారంలో పాల్గొనేవారు. ఎన్నికలప్పుడు ఓట్లకు డబ్బులు ఇచ్చేవారు కానీ అవి ఒక ఊరికో, కులానికో, నాయకుడికో గంపగుత్తగా ఇచ్చేవారు. ఆ డబ్బు ఉమ్మడి అవసరాలకు వాడుకునే వారు. 1994 తర్వాత పోల్ మేనేజ్మెంట్ వచ్చేసింది. నేరుగా ఓటరుకు డబ్బులు ఇవ్వడం మొదలైంది. అప్పటి నుండి జరిగిన ఉప ఎన్నికల్లో ప్రచారం తీరు కూడా మారింది. ఊరికి ఒక మంత్రి, ఒక ఎమ్మెల్యే, మండలానికి ఓ ఎంపీ ప్రచార బాధ్యతలు తీసుకోవడం మొదలైంది. డబ్బు ప్రవాహం కూడా అప్పుడే మొదలైంది. 2011లో పోల్ మేనేజ్ మెంట్ ఓ కొత్త పుంత తొక్కింది. ఓటర్లను కన్ఫ్యూజ్ చేసేందుకు ప్రత్యర్థి పేరున్న వారిని స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలోకి దింపి విస్తృత ప్రచారం చేయడం మొదలైంది. అందుకే 2011లో జగన్ పోటీ చేసినప్పుడు జగన్మోహన్ రెడ్డి అనే పేరున్న మరో నలుగుర్ని స్వతంత్ర అభ్యర్థులుగా రంగంలోకి దింపారు. "జగన్మోహన్ రెడ్డి గారి ఎన్నికల గుర్తు ఫ్యాన్" అంటూ వీరు ప్రచారం చేస్తే, "జగన్మోహన్ రెడ్డి గారి గుర్తు అగ్గిపెట్టి" అని ఒకరు, "జగన్మోహన్ రెడ్డి గారి గుర్తు కొవ్వొత్తి" అని ఇంకొకరు ప్రచారం చేస్తూ ఓటర్లను కన్ఫ్యూజ్ చేయడం మొదలు పెట్టారు. ఈ పద్ధతి 2019 ఎన్నికల్లో ఎంతవరకు వెళ్లిందంటే రాష్ట్రం మొత్తంలో 136 అసెంబ్లీ స్థానాల్లో వైసీపీ అభ్యర్థుల పేర్లు ఉన్నవారినే స్వతంత్ర అభ్యర్థులుగా, కె ఏ పాల్ పార్టీ అభ్యర్థులుగా పోటీకి దింపారు. పర్చూరులో కూడా దగ్గుబాటి వెంకటేశ్వర రావు కు పోటీగా మరో దగ్గుబాటి వెంకటేశ్వర రావును పాల్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దింపారు. అంతకు ముందు 2017 లో జరిగిన నంద్యాల ఉప ఎన్నికలో ఏకంగా దొంగ ఓటర్ కార్డులే వచ్చేశాయి. ప్రతి ఇంటిలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు, వారి వయసు ఎంత, పోలింగ్ తేదీ నాటికి ఓటేయడానికి రానివారెవరు అనే వివరాలు సేకరించి, ఓటుకు రానివారు అనుకున్న ప్రతి పేరుతో పక్క ఊళ్లనుండి ఆ వయసు వారిని తెచ్చి నకిలీ ఓటరు కార్డు సిద్ధం చేశారు. ప్రత్యేకంగా ఇందుకోసం ఓ ఎమ్మెల్యే కంప్యూటర్లు పెట్టుకుని ఓ టీమ్ తో పని చేశారు. ఇక 2019 తర్వాత జరిగిన ప్రతి ఎన్నికల్లోనూ ప్లాన్ ఎ, ప్లాన్ బి అని ఇంకో పద్ధతి మొదలైంది. ప్రత్యర్థి పార్టీలోనూ మనవాళ్ళే ఉండడం, టికెట్ తెచ్చుకోవడం, నామినేషన్ వేయకపోవడం లేదా వేసిన నామినేషన్ ఉపసంహరించుకోవడం. వాస్తవానికి ఈ పద్ధతి కొత్తదేం కాదు. 1994 ఎన్నికలకు ముందు అంతర్గతంగా టీడీపీలో ఉంది. బాబు, దగ్గుబాటి, లక్ష్మీపార్వతి వర్గాలు ఉండేవి. అందులో లక్ష్మీపార్వతి వర్గంలో ఇంకో వర్గం వ్యక్తులే ఎక్కువమంది ఉండేవారు. ఇక ఈ పద్ధతి కుదరకపోతే ప్లాన్ బి ఉంది. ఈ ప్లాన్ బి ప్రకారం ప్రత్యర్థి పార్టీ అభ్యర్థిని కొనేయడం. ఓటర్లను కొనడం కంటే ఇది సులువైన పద్ధతి. ఎన్నికల తంతు ఇంకా ఎన్ని పుంతలు తొక్కుతుందో కాలమే చెప్తుంది. ఇక నరల్‌గా ఎన్నికల్లో ఓట్ల కోసం నోట్లు పంచితే వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తుంటారు. కానీ హుజూరాబాద్ ఎన్నిక కొత్త ఒరవడికి నాంది పలికింది. పోలింగ్‌కు రెండు రోజుల ముందు నుంచి పార్టీలు పైసల్ పంచినయ్. అయితే గ్రామాల్లో కొంతమంది ఓటర్లకు మాత్రం డబ్బులు ఇచ్చి, మరికొందరికి ఇవ్వలేదు. దీంతో డబ్బులు అందనివాళ్లు రోడ్డెక్కి గొడవకు దిగారు. అనేక చోట్ల పైసలు పంచలేదని ఆందోళన చేశారు. లీడర్లను ఘెరావ్ చేశారు. ఇళ్లను చుట్టుముట్టారు. తమకెందుకు ఓటుకు నోటు ఇవ్వరని నిలదీశారు. ఇది దేశ వ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఎన్నికల్లో పైసల రాజకీయం మరో లెవల్‌కి చేరింది. ఓ చోటామోటా లీడర్ ఏదైనా పార్టీలోకి చేరినా, పార్టీ నుంచి వెళ్లిపోయినా పంట పండినట్టే. అవతల పార్టీలో లీడర్లు, కార్యకర్తలు ఉండకూడదనే లక్ష్యంతో భారీగా వలసలను ఎంకరేజ్ చేశాయి. ఐపీఎల్ ప్లేయర్ల మాదిరిగా ఈ లీడర్లకు కూడా మంచి ధర పలికింది. కాస్త పేరున్న లీడర్ పార్టీ మారితే మినిమం 30లక్షల రూపాయలు ముట్టజెప్పాయి. కొందరి ధర 75లక్షల రూపాయల దాకా పలికింది. కొంత మంది లీడర్లకు కాస్ట్?లీ కార్లు కూడా కొనిచ్చారు. ఇక పార్టీ మారే సమయంలో సాధారణ జనం కండువా కప్పుకున్నా 500 రూపాయల నుంచి వెయ్యి రూపాయల వరకు ముట్టజెప్పారు. డెమొక్రటిక్ ఇండియాలో ఓటు హక్కు ఒక వజ్రాయుధం లాంటిది. అయితే ఇది ఇప్పుడు కొటేషన్లుగా చెప్పుకోవడానికే మిగిలినట్టు అనిపిస్తోంది. సోషల్ మీడియాల్లో నీతులు చెప్పే లక్షలాది మంది ఓటర్లు ఓటు దగ్గరకు వచ్చే సరికి "డబ్బులు ఇస్తారా? లేదా?" అని ఎదురు చూస్తున్నారు. ఏ పార్టీ ఎంత ఆఫర్ చేస్తున్నదో తెలుసుకుంటున్నారు. చివరికి కోటీశ్వరులు కూడా డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. ఓట్లను అడ్డగోలుగా వేలకు వేలు పోసి కొని కాలర్ ఎగరేస్తున్నారు లీడర్లు. కోట్లకు కోట్లు ఖర్చు పెడుతుండటంతో డబ్బున్న వాళ్లకే రాజకీయ పట్టం. పైసలు లేని వాళ్లకు రాజకీయాల్లో స్థానం లేదని జనాలు అంటున్నారు. "ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదం" అని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. "ముందు ముందు డబ్బు ఎక్కువ ఖర్చు పెట్టగలిగినవాళ్లే నాయకులు అనే పరిస్థితి వస్తే! ఏమైపోతుంది?"అనేది ఆలోచించాల్సిన టైమ్ ఇదే!

## 33 ఏళ్ల తర్వాత వైసీపీ వశం

అనంతపురం, నవంబర్ 19, (న్యూస్ పల్స్)మూడు దశాబ్ధాలుగా పెనుకొండ కోటపై ఎగురుతున్న పసుపు జెండా ఎందుకు నేలకొరిగింది..? వైసీపీ జెండా తిరుగులేని ఆధిక్యంతో ఎగరడానికి కారణాలేంటి..? 33 ఏళ్ల క్రితం కాంగ్రెస్ హస్తం నుంచి పెనుకొండని తన చేతుల్లోకి తీసుకున్న పరిటాల రవి.. తన కోటపై పసుపుజెండాను బలంగా నాటారు. అయితే ఆ జెండాను కూకటి వేళ్లతో వైసీపీ లేపటానికి కారణాలేంటి..? అది కూడా కనివినీ ఎరుగని రీతిలో వరుస పరాజయాలకు కారణాలేంటి..? లోపం ఎక్కడ ఉంది..? నాయకత్వానిదా..? లేక జనమే ఆ మార్పు కోరుకున్నారా.. పెనుకొండలో టీడీపీ పరాజయ యాత్రపై ప్రత్యేక కథనం మీకోసం..తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో పార్టీలతో సంబంధం లేకుండా వ్యక్తుల మీదనే విజయాలు ఉంటాయి. ఉదాహరణకు పులివెందుల, కుప్పం, తాడిపత్రి, పెనుకొండ, హిందూపురం లాంటి ప్రాంతాలుగా చెప్పొచ్చు. కానీ 2019 ఎన్నికలు మాత్రం ఇలాంటి నమ్మకాలను, బలాన్ని పూర్తిగా చంపేశాయి. తాడిపత్రిలో జేసీ బ్రదర్స్‌కు తగిలిన దెబ్బ మాములుగా లేదు. అలాగే రాష్ట్రంలో టీడీపీకీ బలమైన కంచుకోట లాంటి పెనుకొండలో కూడా వైసీపీ జెండా ఎగురవేసింది. వాస్తవంగా గత మూడున్నర దశాబ్ధాలుగా చూస్తే.. పెనుకొండ టీడీపీకి కొండంత అండగా ఉండేది. దీనికి కారణం ఒన్ అండ్ ఓన్లీ పర్సన్ పరిటాల రవి. ఆయన ప్రజా ఉద్యమాల నుంచి రాజకీయాల్లోకి వచ్చిన తరువాత పెనుకొండ నుంచి పోటీ చేశారు. అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా ఉన్న పెనుకొండలో టీడీపీ జెండా పాతారు. ఆ తరువాత రవి బ్రతికనన్నీ రోజులు ప్రత్యర్థి అభ్యర్థి నిలబడేందుకు కూడా భయపడే పరిస్థితి.రవి మరణం తరువాత ఆయన సతీమణి పరిటాల సునీత వచ్చాక ఆ కోటను అలాగే పదిలంగా నిలిపారు. అయితే నియోజకవర్గ మార్పుల్లో భాగంగా రాప్తాడు వెళ్లినా.. పెనుకొండలో పార్థసారధి వచ్చి పోటీచేసినా పరిస్థితిలో ఏ మార్పు లేదు. ఎందుకంటే రవి వేసిన పునాది అలాంటిది. కానీ 2019 ఎన్నికల్లో మాత్రం మంత్రి శంకర్ నారాయణ టీడీపీ కంచుకోటను బద్దలు కొట్టారు. అది కూడా రికార్డ్ స్థాయి మెజార్టీతో గెలిచారు. అక్కడి నుంచి పెనుకొండ నియోజకవర్గంలో టీడీపీ పతనం ప్రారంభమైంది. సార్వత్రిక ఎన్నికల తరువాత తరువాత వచ్చిన పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా వైసీపీదే తిరుగులేని విజయమైంది. ఇవన్నీ ఒక ఎత్తైతే.. పెనుకొండలో తాజాగా జరిగిన మున్సిపల్ ఎన్నికలు మరో ఎత్తని చెప్పాలి. మేజర్ పంచాయతీగా ఉన్న పెనుకొండ 2020లో నగరపాలక పంచాయతీ గా అప్ గ్రేడ్ అయింది. అప్పట్లో వార్డుల విభజన కానందున ఎన్నిక వాయిదా పడింది. ఇప్పుడు తాజాగా ఎన్నికలు జరగ్గా.. ఈ ఎన్నికల్లో కూడా వైసీపీ కనివినీ ఎరుగని రీతిలో విజయం సాధించింది. పెనుకొండ పట్టణం టీడీపీకి బలమైన ప్రాంతం. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి శంకరనారాయణ ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తుండటంతో అందరి దృష్టి ఇటు వైపు మళ్లింది. రాష్ట్రంలో కుప్పం తరువాత అంత హైప్ క్రియేట్ చేసింది ఈ ఎన్నిక. టీడీపీ ఎలాగైనా ఇక్కడ గెలవాన్న ఉద్దేశ్యంతో హేమాహేమీలను రంగంలోకి దించింది. ప్రతి వార్డుకు ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తులను ఇన్ ఛార్జిలుగా నియమించింది. ఇందులో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్సీలు ఇలా అందరూ ఇక్కడ ఇన్ ఛార్జిలుగా ఉన్నారు. పరిటాల సునీత, శ్రీరామ్, కాల్వ శ్రీనివాసులు, రఘునాథ్ రెడ్డితో పాటు కీలకమైన నేతలంతా ప్రచారం చేసినా పెనుకొండలో టీడీపీ ఓటమిని ఆపలేకపోయారు. ఇక్కడ 20వార్డులు ఉంటే ఏకంగా 18 వార్డుల్లో వైసీపీ విజయం సాధించింది. కేవలం రెండంటే రెండు వార్డుల్లో మాత్రమే టీడీపీ గెలిచింది. ఈ ఓటమితో పెనుకొండ ప్రాంతం పూర్తిగా వైసీపీ చేతుల్లోకి వెళ్లిపోయింది.వైసీపీకి అధికారం ఉంది కాబట్టి గెలిచిందని ఎన్ని కారణాలు చెప్పినా.. తెలుగుదేశం పార్టీ దారుణ పరాభవం పై మాత్రం ఆత్మ విశ్లేషణ చేసుకోవాల్సిన అవసరం మాత్రం తప్పనిసరిగా ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కంచుకోటల్లాంటి ప్రాంతాల్లో స్వల్ప తేడాతో ఓటమిని కార్యకర్తలు జీర్ణించుకోగలరు కానీ.. మరి ఇంతలా పరాభవాలను మాత్రం అస్సలు ఒప్పుకోలేకపోతున్నారు. ఏదేమైనా దీనిపై పోస్టుమార్టం మాత్రం తప్పనిసరి అని విశ్లేషకులతో పాటు.. పార్టీ దిగువశ్రేణి నాయకులు అభిప్రాయపడుతున్నారు.

## ఖజనాకు క్వారీ కొర్రి

అనంతపురం, నవంబర్ 19, (న్యూస్ పల్స్)క్వారీ నిర్వాహకులు...ప్రభుత్వ ఖజానాకు కొర్రీ పెడుతున్నారు. ఎలాంటి రాయల్టీ చెల్లించకుండానే సహజ వనరులను సరిహద్దు దాటించి సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమంగా మైనింగ్‌తో ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ఈ క్రమంలో రెండేళ్ల క్రితం విజిలెన్సు అధికారులు జిల్లాలో వ్యాప్తంగా క్వారీల్లో తనిఖీలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన 60 క్వారీలకు రూ.100కోట్లకుపైగా జరిమానాలు విధించారు. అయినా నేటికీ పైసా వసూలు కాలేదు. దీనిపై దృష్టి సారించాల్సిన గనులశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం లేదు. దీంతో క్వారీ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేపడుతున్నారు. 2018 ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 40 క్వారీలపై విజిలెన్సు అధికారులు తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వానికి చెల్లించిన రాయలీ?టకి.. క్వారీల్లో చేపట్టిన తవ్వకాలకు పొంతన లేకపోవడంతో దాదాపు 30 క్వారీలకు రూ.46.84 కోట్లు జరిమానా విధించారు. ఇక ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 37 కేసులు నమోదు చేసి రూ.32.19 కోట్ల మేర జరిమానా విధించారు. గనులశాఖ అధికారులు నేటికీ పైసా వసూలు చేయలేదు. క్వారీ నిర్వాహకులు జరిమానాలు చెల్లించకుండానే ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేస్తున్నారు. జరిమానా కట్టని క్వారీలను సీజ్ చేయాలని గనులశాఖ ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలను జారీ చేసినా ఫలితం లేకుండా పోయింది. జిల్లాలో గనులశాఖ విజిలెన్స్ అధికారులు నెలరోజులుగా వాహన తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలో మడకశిర, పెనుకొండ, గోరంట్ల మండలాల క్వారీల నుంచి అక్రమంగా తరలిస్తున్న గ్రానైట్ వాహనాలను సీజ్ చేశారు. ఇక శెట్టూరు మండలంలోని గ్రానైట్ క్వారీలకు కేవలం మూడు కిలోమీటర్ల దూరంలోనే కర్ణాటక సరిహద్దు ఉండగా...


అక్కడి క్వారీల నిర్వాహకులు తక్కువ క్యూబిక్ మీటర్లకు రాయల్టీ చెల్లించి అధిక మొత్తంలో అత్యంత విలువైన బ్లాక్ గ్రానైట్‌ను తరలిస్తున్నారు. దీంతోపాటు పెనుకొండ నియోజకవర్గంలో రోడ్డు మెటల్ క్వారీలకు దాదాపు రూ.10 కోట్లకుపైగా జరిమానా విధించారు. అయితే అక్కడ సైతం తవ్వకాలు చేపడుతున్నట్లు తెలుస్తోంది. అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో క్వారీ నిర్వాహకులు జరిమానా విధించిన క్వారీల్లోనే తవ్వకాలు చేపట్టి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నారు. జరిమానా విధించిన మొత్తాన్ని వెంటనే చెల్లించాలని ఇప్పటికే క్వారీ నిర్వాహకులకు నోటీసులను జారీ చేశాం. నిర్ణీత గడువులోగా జరిమాన సొమ్ము చెల్లించకపోతే క్వారీలు సీజ్ చేస్తాం. జరిమానా విధించిన క్వారీల్లో అక్రమంగా తవ్వకాలు చేపడితే క్రిమినల్ కేసులకు సిఫార్సు చేస్తామంటున్నారు

## మార్చి నాటికి వంశధారా- నాగావళి అనుసంధానం

అనంతపురం, నవంబర్ 19, (న్యూస్ పల్స్)నదుల అనుసంధానం ద్వారా సముద్రంలో కలుస్తున్న వరద జలాలను ఒడిసి పట్టి ఆయకట్టుకు నీళ్లందించే పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. అందులో భాగంగా రూ.145.34 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 'వంశధార-నాగావళి' నదుల అనుసంధానం పనులను మార్చిలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. తద్వారా నారాయణపురం ఆనకట్ట కింద 39,179 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడంతోపాటు హైలెవల్ కెనాల్ ద్వారా కొత్తగా ఐదు వేల ఎకరాలకు నీళ్లందించి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల అభివృద్ధికి బాటలు వేయాలని నిర్ణయించింది.మూడు దశాబ్దాల గణాంకాలను పరిశీలిస్తే గొట్టా బ్యారేజీ నుంచి ఏటా సగటున వంద టీఎంసీల వంశధార జలాలు సముద్రంలో కలుస్తున్నాయి. నాగావళి నదిలో వరద ఆలస్యంగా రావడం, నారాయణపురం ఆనకట్ట నీటి నిల్వ సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల ఆయకట్టుకు నీళ్లందించడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలోనే వంశధార ప్రాజెక్టు స్టేజ్-2.. ఫేజ్-2లో కాట్రగడ్డ సైడ్ వియర్ నుంచి హిరమండలం రిజర్వాయర్‌కు తరలించిన వంశధార నీటిని, ఆ రిజర్వాయర్ మట్టికట్ట వద్ద నుంచి హెచ్చెల్సీ (హైలెవల్ కెనాల్) తవ్వి రోజుకు 600 క్యూసెక్కులను నారాయణపురం ఆనకట్టకు ఎగువన నాగావళి నదిలోకి పోయడం ద్వారా ఆ రెండు నదుల అనుసంధానానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. హిరమండలం రిజర్వాయర్ నుంచి తవ్వాల్సిన 33.583 కి.మీ.ల హెచె??చల్సీ పనులకు

గాను 25 కి.మీ.ల మేర తవ్వకం పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. మిగిలిన 8.583 కి.మీ.ల కాలువ పనులు పూర్తి చేయడానికి 4,87,740 క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వాల్సి ఉండగా.. అధికారులు పనులు వేగవంతం చేశారు. హెచ్చెల్సీలో అక్విడెక్టులు, అండర్ టన్నెల్స్ (యూటీ) బ్రిడ్జిలు వంటివి 66 నిర్మాణాలను చేపట్టాలి. ఇందులో ఇప్పటికే 31 నిర్మాణాలను పూర్తి చేశారు. మిగిలిన 35 నిర్మాణాలను పూర్తి చేయాలంటే 49,608 క్యూబిక్ మీటర్ల మేర కాంక్రీట్ పనులు చేయాల్సి ఉండగా ఆ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. వచ్చే ఖరీఫ్‌లో నారాయణపురం ఆనకట్టకు నీళ్లందించడం ద్వారా రైతులకు నదుల అనుసంధానం ఫలాలను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## హార్డ్ కోర్.... ఎక్కడ బాబు...



విజయవాడ, నవంబర్ 19, (న్యూస్ పల్స్)రాజకీయ పార్టీ అన్నాక నమ్మకమైన నాయకత్వం ఉండాలి. నాయకత్వాన్ని నమ్మితేనే కింది స్థాయి నేతలు కూడా కసితో పనిచేస్తారు. జగన్ కు నమ్మకైన నేతలున్నారు. కానీ చంద్రబాబుకు ఎవరూ లేరు. కసితో పనిచేద్దామన్న తపన ఎవరికీ లేదు. దీనికి చంద్రబాబు స్వయంకృతాపరాధమే కారణం. చంద్రబాబు మనస్తత్వం తెలిసిన వారెవ్వరూ ఆయనను నమ్మే పరిస్థితి లేదు. ఎందుకంటే చంద్రబాబు అవసరానికి వాడుకుంటారు. లేకుంటే వదిలేస్తారు. చంద్రబాబు రాజకీయ అనుభవం నలభై ఏళ్లయితే.. మూడు దశాబ్దాలుగా ఆయనను దగ్గరున్న చూస్తున్న వారు పార్టీలో ఇప్పటికీ అనేక మంది ఉన్నారు. కానీ వారెవ్వరూ కష్టకాలంలో చంద్రబాబుకు ఉపయోగపడరు. దానికి కారణం చంద్రబాబు వైఖరి. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఎవరినీ పట్టించుకోరు. మంత్రి పదవులు ఇచ్చినా సరే.. వారిని స్వేచ్ఛగా పనిచేసుకోనివ్వరు. అంతేకాదు తమ నియోజకవర్గాల్లో సొంత సత్తాతో గెలిచి వచ్చిన వారిని సయితం చంద్రబాబు నమ్మరు. వారిని మరింత దూర పెడతారన్న అభిప్రాయం నేతల్లో ఉంది. జగన్ కు ఉత్తరాంధ్రలో విజయసాయిరెడ్డి ఉన్నారు. కోస్తాంధ్రలో కొడాలి నాని, పేర్ని నాని వంటి వారున్నారు. చిత్తూరు జిల్లాలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉన్నారు. రాయలసీమ సంగతి ఇక చెప్పాల్సిన పనిలేదు. కానీ టీడీపీకి కసితో పనిచేసే వారెవ్వరు? దుర్భిణీ వేసి చూసినా ఎవరూ కన్పించడం లేదు. ఉన్నోళ్లంతా గతంలో పదవులు అనుభవించిన వాళ్లే. వాళ్లు పైసా తీయరు. పార్టీ కోసం ఖర్చు పెట్టరు. చంద్రబాబుకు బహుమతి ఇవ్వాలన్న ధ్యాసే ఉండదు. అందుకే చంద్రబాబుకు ఇన్ని దారుణమైన ఓటములను వరసగా చూడాల్సి వచ్చింది. ఇంత హీన స్థాయిలోనా? టీడీపీకి ఉన్న బలానికి ఇంత హీన స్థాయిలో ఓటమి పాలు కాకూడదు. నెల్లూరులో బలంగా ఉన్నా ఒక్క డివిజన్లో గెలవలేకపోయిందంటే అక్కడి నాయకత్వం పనితీరు ఏ పాటిదో ఇప్పటికే అర్థమయిపోయింది. పెనుకొండలో టీడీపీ అగ్రనేతలందరూ మొహరించినా, పరిటాలకు పట్టున్న ప్రాంతమైనా అక్కడ రెండు డివిజన్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇప్పటికైనా చంద్రబాబు స్వీయ తప్పిదాలను అంగీకరించాలి. నేతలతో మనసు విప్పి మాట్లాడాలి. లేకుంటే కసితో పనిచేసేవారు ఇక ఉండరు. ఇకపై కనపడబోరు.

## తిరుమలలో జల ప్రళయం

తిరుపతి, నవంబర్ 19, (న్యూస్ పల్స్)అల్పపీడనం ప్రభావంతో తిరుమలలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలిపిరి నడకమార్గం, కనుమదారుల్లో వరద నీరు పొంగిపొర్లుతోంది. ఇది కనీవినీ ఎరుగని జలప్రళయం. తిరుమలలో ఇంతకు ముందెన్నడూ చూడని జల విలయం. ఎటుచూసినా జల బీభత్సం. ఎక్కడ చూసినా భయానక దృశ్యాలే. తిరుమల ఏడుకొండలు కకావికలం. కనుచూపు మేర అల్లకల్లోలం. కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి సాక్షిగా తిరుమలలో వరుణుడు బీభత్సం సృష్టించాడు. తిరుమల ఘాట్ రోడ్డులు మొదలు?. టెంపుల్ వరకు ఎక్కడ చూసినా బీభత్సమే. ఒక్క మాటలో చెప్పాలంటే ఏడుకొండలు మొత్తం నీట మునిగాయ్. శ్రీవారి మాఢ వీధులు చెరువుల్ని తలపిస్తున్నాయ్. ఘాట్ రోడ్డులైతే అత్యంత భయానకంగా మారాయి. ఘాట్ రోడ్లలో ఎక్కడికక్కడ కొండ చరియలు విరిగిపడుతున్నాయ్. పెద్దపెద్ద వృక్షాలే నేలకూలిపోతున్నాయి. ఘాట్ రోడ్లలో పరిస్థితిని చూస్తే ఎప్పుడు ఏ బండ రాయి మీద పడుతుందో తెలియనంతగా వరద బీభత్సం కొనసాగుతోంది. తిరుమల టెంపుల్ మొత్తం నీట మునిగింది. రోడ్లన్నీ కాలువల్లా మారిపోయాయ్. అసలు, ఎక్కడ రోడ్డు ఉందో? ఎక్కడ ఏది ఉందో కూడా గుర్తించలేనంతగా తిరుమలను వరద నీరు ముంచెత్తింది. క్యూకాంప్లెక్సులు మొత్తం నీట మునిగిపోయాయి. అటవీప్రాంతం భారీగా వస్తున్న వరద ఉధృతంగా ప్రవహిస్తున్నది. నీటి ప్రవాహంతో మెట్లమార్గం జలపాతంలా కనిపిస్తున్నది. ఇప్పటికే ముందు జాగ్రత్తలు తీసుకున్న తిరుమల తిరుపతి దేవస్థానం నడకదారిని మూసివేసింది. వర్షంతో రెండో కనుమదారిలో వాహనాలు నిలిచిపోయాయి

## నమ్మిన వారే ముంచారా

తిరుపతి, నవంబర్ 19, (న్యూస్ పల్స్)కుప్పం మున్సిపాలిటీలో ఓడిపోయినంత మాత్రాన టీడీపీ పని అయిపోయిందనుకోవడం భ్రమే అవుతుంది. ఎందుకంటే స్థానిక సంస్థల ఎన్నికలు వేరు. జనరల్ ఎన్నికలు వేరు. ప్రజల తీరు మారుతుంది. స్థానిక సంస్థలు, ఉప ఎన్నికల్లో అధికార పార్టీ వైపే ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపుతారు. అది వైసీపీ, టీడీపీ ఎవరైనా ప్రజలకు ఒక్కటే. పవర్ లో ఉన్న పార్టీని గెలిపించుకుంటే ఎంతో కొంత తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ప్రజలు సహజంగా అధికార పార్టీ వైపే మొగ్గు చూపుతారు. కానీ కుప్పంలో అంత దారుణంగా ఓడిపోవడమే ఇప్పుడు టీడీపీలో చర్చనీయాంశంగా మారింది. ఏడు సార్లు గెలిచి... కుప్పం నియోజకవర్గం ప్రజలు చంద్రబాబును ఏడు సార్లు గెలిపించుకున్నారు. కుప్పం ఎమ్మెల్యే అంటే ముప్పయి రెండు సంవత్సరాలుగా చంద్రబాబు అని చెప్పుకోవాలి. కానీ జనరేషన్ మారింది. వారి అభిప్రాయాలు మారుతున్నాయి. వారి ఆలోచనలు అన్ని కోణాల్లో చూస్తున్నాయి. చంద్రబాబు అది గమనించుకోలేదు. కుప్పం ఎన్నడూ తనను మోసం చేయదనే ఆయన నమ్ముతూ వచ్చారు. అంతే కాదు చంద్రబాబు నమ్మిన వారు అక్కడి ప్రజలు విశ్వాసాన్ని కోల్పోవడం కూడా కుప్పం ఓటమికి కారణాలుగా చెబుతున్నారు. చంద్రబాబుకు కుప్పంలో సొంత ఇల్లు లేదు. నా అన్న వాళ్లు ఎవరూ లేరు. ఆయన ఎమ్మెల్సీ గౌరుగాని శ్రీనివాసులు, పీఏ మనోహర్ లను నమ్మారు. వారిద్దరిపైనే ఎప్పుడూ భారం పెడతారు. జనరల్ ఎన్నికల్లో కూడా ప్రచారం దగ్గర నుంచి ఆర్థిక విషయాల వరకూ వారిద్దరే చూసుకుంటారు. వారంటే చంద్రబాబుకు అంత నమ్మకం. ఎందుకంటే వారిద్దరే ఇప్పటి వరకూ కుప్పంలో చంద్రబాబుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశారు. కానీ 2019 ఎన్నికల నాటికే వారిద్దరిపైన కుప్పం ప్రజల్లో వ్యతిరేకత మొదలయిందని చంద్రబాబు గుర్తించలేకపోయారు.ఎందుకంటే చంద్రబాబుకు పోయిన ఎన్నికల్లో మెజారిటీ తగ్గింది. వారిద్దరు చెప్పిన వివరణను నమ్మి మరోసారి మోసపోయారు. అందుకే ఇప్పుడు చంద్రబాబు భారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వచ్చింది. నిజానికి ముప్ఫయేళ్ల నుంచి అక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నారంటే వ్యక్తిగత ఓటు బ్యాంకును సమకూర్చుకుంటారు. అదే అన్ని ఎన్నికల్లోనూ కాపాడుతుంది. కానీ చంద్రబాబు తన కోసం నిలబడే వారిని ఎవరినీ ముప్ఫయి ఏళ్లుగా తయారు చేసుకోలేదని కుప్పం ఓటమిని బట్టి అర్థమవుతుంది. వారిద్దరిని నమ్మితే నట్టేట ముంచారన్నది టీడీపీ లో వినిస్తున్న టాక్.

## వాళ్లిద్దరి మధ్య గొడవలే

గుంటూరు, నవంబర్ 19, (న్యూస్ పల్స్)ఇద్దరు గొడవ పొడితే మూడో వారికి అది అడ్వాంటేజీగా మారుతుంది. వ్యాపారంలోనైనా, రాజకీయాల్లోనైనా ఇది సహజ సూత్రం. తాడికొండ నియోజకవర్గంలో ఇప్పుడు అదే జరుగుతుంది. తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, బాపట్ల ఎంపీ నందిగం సురేష్ ల మధ్య విభేదాలు తొలి నుంచి ఉన్నాయి. ఇప్పుడు తాజాగా ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ రంగ ప్రవేశం చేయడంతో మూడో వర్గం ఇక్కడ బలంగా ఉంది. దీంతో వారిద్దరి గొడవలు ఇప్పుడు డొక్కా మాణిక్య వరప్రసాద్ కు మంచి చేస్తున్నాయంటున్నారు.ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, ఎంపీ నందిగం సురేష్ లు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకున్నారు. సోషల్ మీడియాలో ఒకరి వర్గంపై మరొక వర్గం వ్యతిరేక పోస్టుల పెడుతూ పార్టీ పరువును బజారున పెట్టేశారు. నందిగం సురేష్ బాపట్ల ఎంపీ అయినా ఆయన సొంత ప్రాంతం ఇదే కావడంతో ఆయన ఇక్కడ పెత్తనం చేస్తున్నారు. ఇసుక రీచ్ ల విషయంలో వీరిద్దరి మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి.మరోవైపు నందిగం సురేష్ తో విభేదించి తన వద్దకు వచ్చిన వారికి ఉండవల్లి శ్రీదేవి ప్రాధాన్యత ఇచ్చారు. ఇది విభేదాలకు మరింత కారణమయింది. దీంతో నందిగం వర్గం శ్రీదేవిపై ఇసుక, మైనింగ్ వంటి వాటిపై సోషల్ మీడియాలో వ్యతిరేక ప్రచారం ప్రారంభించింది. ఇది శ్రీదేవికి రాజకీయంగా ఇబ్బందిగా మారింది. దీంతో ఆమె నందిగం సురేష్ తో సఖ్యతకు ప్రయత్నించారు. కుటుంబంతో సహా కలసి నందిగం ఇంటికి వెళ్లి కలసి రాజీకి వచ్చారు.అయినా ఇద్దరి మధ్య నలిగిపోతున్న ద్వితీయ శ్రేణినేతలు ఇప్పుడు ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ వద్దకు వెళుతున్నారట. ఆయన ఎమ్మెల్సీగా కూడా ఉండటంతో తమ సమస్యలను చెప్పుకునేందుకు డొక్కాయే బెటరని కొందరు గ్రామస్థులు కూడా తాడికొండ నియోజకవర్గం నుంచి రోజూ డొక్కా ఇంటికి వెళుతుండటం విశేషం. ఇద్దరి మధ్య విభేధాల కారణంగా ఇక్కడ డొక్కా మాణిక్యవరప్రసాద్ బలపడేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మరి నందిగం సురేష్, ఉండవల్లి శ్రీదేవిలు ఒక్కటిగా కన్పిస్తున్నా, క్యాడర్, నేతలు మాత్రం డొక్కానే ఆశ్రయిస్తుండటం విశేషం.

## భక్తుల రద్దీతో ఆలయాలు కిటకిట


హైదరాబాద్ కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని తెలంగాణలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాలన్నీ శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఆలయాలలో శివుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. కార్తీక పౌర్ణమి శివుని కి, విష్ణుమూర్తికి కూడా ప్రత్యేకమైన రోజు కావడంతో ఈ రోజు దీపాలు వెలిగిస్తే తాము తెలిసీ తెలియక చేసిన పాపాలన్నీ హరించుకుపోతాయని నమ్మకం. మహిళలు తెల్లవారుజామునే స్నానాలు ముగించుకొని ఆలయాలకు వచ్చి ప్రత్యేక పూజలు చేసి శివునికి ఎంతో భక్తి శ్రద్ధలతో దీపారాధనలు చేశారు.

# పొగాకు రైతుల కోసం మార్క్ ఫెడ్



ఒంగోలు, నవంబర్ 19, (న్యూస్ పల్స్)పొగాకు రైతుకు ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచింది. ఏళ్ల తరబడి పంట అమ్ముకోవడంలో ఇబ్బందులు పడుతూ.. ఏటా నష్టపోతున్న పొగాకు రైతులకు ఈ సంవత్సరం ఉపశమనం లభించింది. దర్జాగా పంటను అమ్ముకున్నారు. రెక్కలుముక్కలు చేసుకుని పండించినా.. వ్యాపారుల చేతుల్లో మోసపోతున్న రైతుకు అండగా నిలవాలని నిర్ణయించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సంస్థ మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించారు. వ్యాపారులతో పోటీపడి పొగాకును కొనుగోలు చేయించారు. దీంతో వ్యాపారులు కూడా ధరపెంచి కొనక తప్పలేదు. మార్క్‌ఫెడ్ దాదాపు రూ.128.65 కోట్ల విలువైన పొగాకును కొనుగోలు చేసింది. ఆ మొత్తాన్ని రైతుల బ్యాంకు ఖాతాలకు జమచేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పొగాకు వేలం గతనెల 29న పూర్తయింది1977లో పొగాకు బోర్డు ఏర్పాటైన తరువాత ఇప్పటివరకు వేలం కేంద్రాల్లో వ్యాపారులు, ఎగుమతిదారులు చెప్పిందే ధరగా నడిచేది. లోగ్రేడ్ పేరిట ధరలను మరింత తగ్గించేవారు. వారు చెప్పిన ధరకే.. రైతుకు అమ్ముకోక తప్పేదికాదు. రైతు కష్టాలు తెలిసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వ్యాపారులు కొనకపోతే ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పి ఆగస్టు ఒకటిన మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించారు. మొత్తం 18 వేలం కేంద్రాల్లోనూ రంగంలోకి దిగిన మార్క్‌ఫెడ్ అధికారులు.. ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కిలో రూ.85 వంతున లోగ్రేడ్ పొగాకు కొనుగోలును లక్ష్యంగా చేసుకున్నారు. దీంతో వ్యాపారుల్లో కలవరం మొదలైంది. లోగ్రేడ్ బేళ్లన్నీ మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తే చివరకు తమ వ్యాపారమూలాలు కదులుతాయని తాము కూడా పోటీపడి లోగ్రేడ్ బేళ్ల కొనుగోలు మొదలుపెట్టారు. దీంతో లోగ్రేడ్ పొగాకు ధరలకు రెక్కలొచ్చాయి. కొందరు వ్యాపారులు, ఐటీసీ, పీఎస్ఎస్, జీపీఐ తదితర కంపెనీల ప్రతినిధులు పోటీపడి లోగ్రేడ్ పొగాకు కొనుగోలు చేశారు. మార్క్‌ఫెడ్ రూ.128.65 కోట్ల విలువైన 12.93 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేసింది. దీన్లో అత్యధికంగా ప్రకాశం జిల్లాలోని వెల్లంపల్లి వేలం కేంద్రంలోనే రూ.13.30 కోట్ల విలువైన పొగాకును కొనుగోలు చేసింది.గతంలో వేలం కేంద్రాల్లో కొన్ని బేళ్లను వ్యాపారులు తిరస్కరించేవారు (నో బిడ్). గతంలో ప్రతి వేలం కేంద్రంలో 100 నుంచి 150 బేళ్ల వరకు నో బిడ్ పేరిట తిరస్కరించేవారు. అంటే మొత్తం వచ్చిన బేళ్లలో 35 నుంచి 40 శాతం బేళ్లు తిరస్కరణకు గురయ్యేవి. దీంతో ఏటా బ్యారన్‌కు రూ.2 లక్షల నుంచి రూ.2.50 లక్షల మేర రైతుకు నష్టం వచ్చేది. ఈ ఏడాది నో బిడ్‌ల శాతం పదికన్నా తగ్గింది. దీంతో పొగాకు రైతులు ఈ ఏడాది నష్టాలు లేకుండా బయటపడ్డారు. రాష్ట్రంలో ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పొగాకు పండిస్తారు. ఈ పంట కొనుగోలుకు నాలుగు జిల్లాల్లో 18 పొగాకు వేలం కేంద్రాలున్నాయి. ఇవి ప్రకాశం జిల్లాలో 10 (ఒంగోలు, టంగుటూరు, కందుకూరుల్లో రెండేసి, కొండపి, వెల్లంపల్లి, పొదిలి, కనిగిరి), పశ్చిమ గోదావరి జిల్లాలో ఐదు (జంగారెడ్డిగూడెంలో రెండు, దేవరపల్లి, కొయ్యలగూడెం, గోపాలపురం), శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో రెండు (డీసీ పల్లి, కలిగిరి), తూర్పు గోదావరి జిల్లాలో ఒకటి (తొర్రేడు) ఉన్నాయి.

# రాజధాని లో పెరిగిన టీడీపీ గ్రాఫ్



విజయవాడ, నవంబర్ 19, (న్యూస్ పల్సక)మూడు రాజధానుల అంశం మూడు జిల్లాల్లో వైసీపీని దెబ్బతీసినట్లే కన్పిస్తుంది. మున్సిపల్ ఎన్నికల్లో ఈ విషయం స్పష్టమైంది. ఇక్కడ తెలుగుదేశం పార్టీ పుంజుకున్నట్లే కన్పిస్తుంది. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో టీడీపీ బలోపేతమయిందనే చెప్పాలి. రాజధాని అమరావతి అంశం పనిచేసినట్లే అనుకోవాలి. చంద్రబాబు కూడా నమ్ముతున్నది అదే. అందుకే అమరావతి రాజధానికి కట్టుబడి ఉన్నానని పదే పదే చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కృష్ణా జిల్లాలో టీడీపీ ఒక రకంగా గెలిచినట్లే చెప్పుకోవాలి. జగ్గయ్యపేటలో సిట్టింగ్ ఎమ్మెల్యే వైసీపీ నుంచి ఉన్నా అక్కడ టీడీపీ గట్టి పోటీ ఇచ్చింది. ఇక్కడ పదిహేడు వార్డుల్లో వైసీపీ గెలవగా, 14 వార్డుల్లో టీడీపీ విజయం సాధించింది. కొండపల్లి మున్సిపాలిటీలో వైసీపీ, టీడీపీ 14 స్థానాలను గెలుచుకున్నాయి. కృష్ణా జిల్లాలో టీడీపీ పుంజుకుందని చెప్పడానికి ఈ అంకెలు చాలు. జగ్గయ్య పేట చివరికి వైసీపీ పరమయినా ఆనందపడాల్సిన పనిలేదు. ఇక గుంటూరు జిల్లాలో కూడా అదే రిజల్ట్ రిపీట్ అయింది. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో అధికారంలో ఉన్నా ఒక డివిజన్ ను వైసీపీ కోల్పోయింది. కార్పొరేషన్ లోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో ఉండి ఓడిపోవడం రాజధాని ఎఫెక్ట్ అన్న విశ్లేషణలు విన్పిస్తున్నాయి. దాచేపల్లి, గురజాల మున్సిపాలిటీలోనూ టీడీపీ పుంజుకుంది. ఇక ప్రకాశం జిల్లాలో దర్శి మున్సిపాలిటీని ఏకంగా టీడీపీ దక్కించుకోవడం విశేషం. టీడీపీ ఈ మూడు జిల్లాల్లో అనూహ్య రీతిలో పుంజుకోవడానికి రాజధాని అంశమే కారణమని చెప్పాల్సి ఉంటుంది. ఇప్పటికే ఈ మూడు జిల్లాల్లో భూముల ధరలు పడిపోయాయి. మూడు రాజధానుల ప్రతిపాదన తీసుకు రావడంతో ఇక్కడ ఉపాధి అవకాశాలు కూడా కరువయ్యాయి. దీంతో ప్రజల్లో వైసీపీ పట్ల అసంతృప్తి ఉందన్నది ఈ ఎన్నికల ఫలితాల ద్వారా స్పష్టమయింది. రానున్న రోజుల్లో ఈ మూడు జిల్లాల్లో టీడీపీ మరింత పుంజుకునే అవకాశముందని ఆ పార్టీ నేతలు భరోసాగా ఉన్నారు.

# తిరుమల కొండపై పలు ప్రాంతాలు జలమయం

తిరుమలనవంబర్ 19, (న్యూస్ పల్స్) తిరుమలలోని అదనపు ఈవో క్యాంపు కార్యాలయం, నారాయణగిరి వసతి సముదాయం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్ లోపలికి వర్షపు నీరు చేరింది. వర్షపు నీరును మోటార్ల సహాయంతో టిటిడి సిబ్బంది తొలగిస్తున్నారు. జపాలి ఆంజనేయస్వామి ఆలయంలోకి గతంలో ఎన్నడూ లేనివిధంగా వర్షపు నీరు చేరింది. తిరుమల కొండపై పలు ప్రాంతాలు నీట మునిగాయి. భారీ వర్షాల కారణంగా పని చేయని సెల్ టవర్స్, దీంతో సర్వర్లు స్తంభించాయి. గురువారం కూడా సర్వర్లు పని చెయ్యక గదులు పొందేందుకు శ్రీవారి భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిన్న మధ్యాహ్నం భక్తులకు ఏటువంటి సమాచారం ఇవ్వకుండానే మొదటి ఘాట్ రోడ్డును మూసివేసారు. దీంతో తిరుమల నుండి తిరుపతికి వెళ్లే భక్తులకు ఇక్కట్లు ఎదురయ్యాయి. ముందస్తుగా బుక్ చేసుకున్న రైల్వే, బస్సు రిజర్వేషన్ల సమయానికి తిరుపతికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. టిటిడి నిర్ణయంపై పై భక్తులు తీవ్ర అసహనం వ్యక్తపరిచారు. భక్తుల్లో నిరసన మొదలవడంతో తిరిగి రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు మొదటి ఘాట్ రోడ్డులో తిరుపతి వెళ్లేందుకు భక్తులను అనుమతించారు.

# అనంతలో భారీ వర్షాలు



అనంతపురం నవంబర్ 19, (న్యూస్ పల్స్) అనంతపురం జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాల కురుస్తున్నాయి. పెనుకొండ గోరంట్ల మండలంలో ప్రవహిస్తున్న చిత్రావతి నది ఎగువ కర్ణాటక ప్రాంతంలో కురిసిన భారీ వర్షాల కారణంగా కదిరి హిందూపురం ప్రధాన పై పొంగిపొర్లుతున్నడం వలన కదిరి హిందూపురం వెళ్లే రోడ్డు మార్గం పూర్తిగా నిలిపివేశారు గోరంట్ల మండలం డిగ్రీ విద్యార్థులు పరీక్షల నిమిత్తం వారికి కేటాయించిన సెంటర్ ఓబులదేవరచెరువు వెళ్లేందుకు ఉదయం ఆరు గంటలకే బస్టాండ్కు చేరుకున్న భారీ వర్షాల కారణంగా రోడ్డు మార్గం బంద్ అయింది కనీసం ద్విచక్ర వాహనాలు కూడా పోలీసులు అనుమతించడం లేదు అందువలన డిగ్రీ విద్యార్థులు పరీక్ష రాయలేక బస్టాండ్ వద్ద వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది అధికారులు స్పందించి పరీక్షల తేదీ మార్పు చేయవలసినదిగా విద్యార్థులు కోరుతున్నారు గోరంట్ల మండలం వ్యాప్తంగా సిఐ జయ నాయక్ పొంగిపొర్లుతున్న వాగులు వంకలు వద్ద ఎక్కడికక్కడ బారికేడ్లను ఏర్పాటు చేసి పోలీసులను బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలను వాహనదారులను నీటి ప్రవాహం వైపు వెళ్లకుండా అవగాహన కల్పిస్తూ ఇస్తున్న పరిస్థితి నేడు నెలకొంది..పెడబల్లి, రాయల వారి పల్లి, కోవెల గుట్ల పల్లి వద్ద చిత్రావతి నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పరిసర గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర అంతరాయం వాటిల్లింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తమైంది. విఆర్ఎ, విఆర్వో లు వారి వారి గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చూడాలని హెచ్చరికలు జారీ చేసింది. ఏవైనా ప్రమాదాలు జరిగితే ఉన్నతాధికారులకు గాని కాల్ సెంటర్ కు గాని తెలియజేయాలని సంబంధిత అధికారులకు పుట్టపర్తి తాసిల్దార్ గోపాలకృష్ణయ్య సూచించారు. ప్రమాదకరస్థాయిలో వాగులు వంకలు ప్రవహిస్తుడడంతో అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని హెచ్చరికలు జారీ చేశారు. చెరువులు, కుంటల కరకట్టలు తెగిపోయే ప్రమాదంలో ఉన్న వాటిని గుర్తించి ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలన్నారు. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలతో ఇప్పటికే చాలా పంటలు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతకు వచ్చిన వరి, మొక్కజొన్న తదితర పంటలు మొలకలు వస్తున్నాయని రైతులు వాపోతున్నారు. టమాట, మిరప, ఇతర కాయగూరల వంటలు పొలాల్లోనే పాచిపోతున్నాయి.రబీ కింద పంటలు సాగు చేసిన రైతులు కలుపు పెరిగిపోతోందని ఆందోళన చెందుతున్నారు.

# కార్తీక పౌర్ణమి దీప కాంతులతో కలకల లాడిన పలు ఆలయాలు

ఏలూరు నవంబర్ 19, (న్యూస్ పల్సక)పశ్చిమగోదావరి జిల్లా ఆచంట పరిధి లో పలు గ్రామాల్లో కార్తీక పౌర్ణమి శోభ సంతరించుకుంది. శివ నామ స్మరణలతో పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ప్రతీ అలయం కార్తీక దీప కాంతులతో కళకళ లాడాయి. ఆలయాల్లోకి వచ్చిన భక్తులు కార్తీక పౌర్ణమి దీపాలు వెలిగించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ప్రతీ గ్రామంలో వీధి వీధుల్లో ప్రజలందరూ కార్తీక పౌర్ణమి దీపాలు వెలిగించి ప్రమిదలలో నూనెను వడ్డినీచారు.అనంతరం శివనామ స్మరణలు చేశారు. ఈ దీపాలతో ప్రతి గ్రామంలో కార్తీక దీప కాంతులు శోభ సంతరించు కుంది.

# వ్యవసాయ చట్టాలపై కేంద్రం వెనక్కుతగ్గడం భారతదేశ రైతాంగ విజయం

## నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్

నెల్లూరు నవంబర్ 19నల్ల వ్యవసాయ చట్టాలపై కేంద్రం వెనక్కి తగ్గడం భారతదేశ రైతాంగ విజయమని నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు.దేశానికి వెన్నెముకైన రైతు కన్నెర్ర చేస్తే ఎంతటి నియంతైనా దిగిరాకతప్పదు అనడానికి ఇది నిదర్శనం అన్నారు.రైతాంగ పోరాట చరిత్రలో ఇదొక ఛారిత్రక విజయం అని పేర్కొన్నారు.ఉద్యమాన్ని నిర్వీర్యం చేయడానికి మోదీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ,రైతుల సంకల్పం ముందు అవి తునాతునకలయ్యాయన్నారు.దేశంలో 3 వ్యవసాయ చట్టాల రద్దు పై నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి అబ్దుల్ అజీజ్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ముందే కళ్లు తెరిచి ఉంటే, ఉద్యమంలో వందలాదిమంది రైతుల ప్రాణాలు పోయేవి కాదని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో ఇతర ప్రజా సమస్యల పై పోరాటానికి రైతు ఉద్యమం స్ఫూర్తినిచ్చింది అని అన్నారు.వానకి తడుస్తూ, చలికి వణుకుతూ పోరాడి, పోరాటం ద్వారా వ్యవసాయ చట్టాలు రద్దుకై కృషి చేసి పోరుబాటు సాగించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరున ధన్యవాదములు తెలియచేశారు.అన్నదాతల దృఢ సంకల్పానికి,ధైర్యానికి శతకోటి వందనాలు తెలిపారు .ఇది మన రైతులకు,మన ప్రజలకు,మన ప్రజాస్వామ్యానికి చారిత్రాత్మక విజయమని అన్నారు.

# శాసన సభ లో ఆడవారిపై నిందలా

అమరావతి నవంబర్ 19, (న్యూస్ పల్సక) టీడీపీ అధినేత చంద్రబాబు మీడియా సమావేశం నిర్వహించారు. చంద్రబాబు మాట్లాడుతూ భువనేశ్వరి ఇల్లు దాటి ఎప్పుడూ బయటికి రాలేదు. నా భార్య ఏ రోజూ రాజకీయాల్లోకి రాలేదు. నన్ను ప్రోత్సహించడం తప్ప భువనేశ్వరికి ఏమీ తెలియదు. ప్రతి సంక్షోభంలోనూ నాకు అండగా నిలిచారు. ప్రజల కోసం ఇంటికి రాకుండా ఎంతకాలం పనిచేసినా నా భార్య ప్రోత్సహించారని అన్నారు. హుద్హుద్ తుఫాన్ సమయంలో విశాఖలో చాలా రోజులు ఉన్నా. ఈ ప్రభుత్వ వచ్చినప్పటి అవమానిస్తోంది. టీడీపీ ఎమ్మెల్యేలు, నేతలను అవమానించడం పరిపాటిగా మారింది. క్యారెక్టర్ అసాసినేషన్ చేస్తున్నారని ఆరోపించారు. అధికారంలో ఉన్నప్పుడు నేను ఎవరినీ వ్యక్తిగతంగా అవమానించలేదు. నిండు కౌరవసభలో ఆనాడు ద్రౌపదికి అవమానం జరిగింది. ప్రజల ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా బాధ్యతగా భావించా. నా రాజకీయ జీవితంలో ఇంత బాధ ఎప్పుడూ భరించలేదు. బూతులు తిట్టినా, ఎన్ని అవమానాలకు గురిచేసినా భరించాం. గతంలో వైఎస్ కూడా అసెంబ్లీలో నా తల్లిని అవమానించారు. ఆనాడు వైఎస్ తప్పు ఒప్పుకొని నాకు క్షమాపణ చెప్పారు. దేశం కోసం తప్పితే స్వార్థం కోసం ఆలోచించలేదు. వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదు. ప్రజలపై భస్మాసుర హస్తం పెట్టింది సీఎం జగన్. స్పీకర్ – తమ్మినేని సీతారాం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి. నేను మాట్లాడుతుండగానే నా మైక్ కట్చేశారు. గతంలో తమ్మినేని టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశారని గుర్తు చేసారు. గౌరవంగా బతికేవాళ్లను కూడా కించపరుస్తున్నారు. ప్రజలందరికీ ఒకటే విజ్ఞప్తి. నాకు పదవులు అవసరం లేదు. నా రికార్డులు బద్దలు కొట్టాలంటే చాలా సమయం పడుతుంది. ధర్మ పోరాటంలో ప్రజలు సహకరించాలి. క్షేత్రస్థాయిలో తేల్చుకున్న తర్వాతే అసెంబ్లీకి వెళ్తా. అంతవరకూ అసెంబ్లీకి వెళ్లను. ఈ నిర్ణయాన్ని అసెంబ్లీలో చెప్పాలనుకున్నా.అసెంబ్లీలో మైక్ ఇవ్వలేదు కాబట్టి ఇక్కడ చెబుతున్నా. ప్రజలు సహకరిస్తే రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు సహకరిస్తానని చంద్రబాబు అన్నారు.

# ఆచంట ఆలయంలో అఖండ జ్యోతి దీపోత్సవం

ఆచంట నవంబర్ 19, (న్యూస్ పల్సక)పశ్చిమగోదావరి జిల్లా దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధి పుణ్యక్షేత్రం ఆచంట రామేశ్వరం స్వామిఆలయంలో కార్తీక పూర్ణిమ అఖండ జ్యోతి దీపోత్సవం ఘనంగా నిర్వహించారు.కార్తీక పూర్ణిమ ప్రతి సంవత్సరం ఉపవాస దీక్షతో ఆచార సంప్రదాయం గా వస్తున్న కర్పూర అఖండ జ్యోతి ని వెలిగినీచారు గొడవర్తి వంశస్థులు. భారతవాణి లో అరుణాచలం,కాశీ, ఆచంట లో మాత్రమే వెలిగించే దివ్య జ్యోతి..కోవిడ్ నిబంధనలు పాటిస్తూ..కర్పూర అఖండ జ్యోతిని దర్శించుకోవడానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు భక్తులు.ఆచంట రామేశ్వరం స్వామి వారికి విశేషపూజలు , అభిషేకాలు ఆలయప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో దీపాలు వెలిగించి పూజలు చేసి .. మొక్కులు చెల్లించుకొన్నారు. మహిళలు స్వామివారి దర్శిందుకు భక్తులు క్యూలైన్ లో బారులు తీరారు.

# వైకాపా ఎమ్మెల్యేలను ప్రజలు అసహ్యించుకుంటున్నారు

## బుద్దా వెంకన్న

అమరావతి నవంబర్ 19అసెంబ్లీలో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రుల ప్రవర్తన, వారిభాష వారి తీరుచూశాక, వీళ్లా మనప్రజాప్రతినిధులు అని ప్రజలంతా అసహ్యించుకుంటున్నారని టీడీపీ నేత బుద్దా వెంకన్న విమర్శించారు. సంకరజాతికి చెందిన కొందరు ఎమ్మెల్యేలు వైసీపీలో చాలామంది ఉన్నారు. చంద్రబాబునాయుడులాంటి వ్యక్తి కంటనీరుపెట్టుకొని అసెంబ్లీనుంచి బయటకువెళ్తూ చెప్పిన మాటలను, ఆయన శపథాన్నినేనుఅభినందస్తున్నా. ఆయన నిజంగా బాధపడినాకూడా, గతంలో జయలలిత మాదిరే శపథం చేయడం, వైసీపీపతనానికే నాందికానుంది. నేడు చంద్రబాబుకి జరిగిన అవమానానికి తెలుగుజాతి అంతా బాధపడుతోంది. తమను ఎవరూఏమీ చేయలేరని ముఖ్యమంత్రి, మొదులు వైసీపీ బ్యాచ్ అంతా కలలుకంటున్నారు. ఈరోజు చంద్రబాబుని అంటున్నవారే, రేపు జగన్ ని దూషిస్తారు. రాజకీయాలు ఎప్పుడూఒకలా ఉండవని జగన్మోహన్ రెడ్డి గుర్తిస్తేమంచిది. నేడు చంద్రబాబుని అన్నవ్యక్తులు వారిస్వార్థంకోసం భవిష్యత్ లోకచ్చితంగా జగన్మోహన్ రెడ్డిని అనకూడని మాటలంటారు.



టీడీపీవాళ్లెవరూ ఏనాడూ జగన్మోహన్ రెడ్డిని, ఆయనకుటుంబసభ్యులను వ్యక్తిగతంగా దూషించలేదు. ఈనాడు చంద్రబాబుని, ఆయనకుటుంబాన్ని దూషించిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తేలేదు.. ఖబడ్దార్ గుర్తుంచుకోండని అయన హెచ్చరించారు.

# చేనేత కార్మికుల స్వావలంబనకు అవసరమైన అన్ని చర్యలు



## ఆప్కో ఎండి చదలవాడ నాగరాణి

విజయవాడ నవంబర్ 19 ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆకాంక్షల మేరకు చేనేత కార్మికుల స్వావలంబనకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ సంచాలకురాలు, ఆప్కో ఎండి చదలవాడ నాగరాణి తెలిపారు. చేనేతల ప్రయోజనం కోసం ఇప్పటికే ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని వాటిని క్షేత్ర స్థాయికి తీసుకువెళ్లేందుకు స్పష్టమైన కార్యాచరణ అమలు చేస్తామన్నారు. యువజన సర్వీసుల శాఖ సంచాలకులుగా ఉన్న నాగరాణి ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా చేనేత, జౌళి శాఖ సంచాలకులుగా నియమితులయ్యారు. శుక్రవారం విజయవాడ నగరంలోని ఆప్కో కేంద్ర కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్న నాగరాణి , సంస్థ ఛైర్మన్ చిల్లపల్లి వెంకట నాగమోహన రావును మర్యాద పూర్వకంగా కలిసారు. అనంతరం చిల్లపల్లి, చదలవాడలు సంయిక్తంగా అధికారులతో సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రాధాన్యతలను గుర్తెరిగి అధికారులు పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎంతో ఉదారంగా చేనేతల కోసం నేతన్న నేస్తం అమలు చేస్తున్నారని దానిని సద్వినియోగ పరుచుకునేలా నేతన్నలను ప్రేరేపించాలని చిల్లపల్లి కోరారు. రానున్న రోజుల్లో చేనేత కార్మికుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం మరిన్ని పథకాలు తీసుకురానుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అదనపు సంచాలకులు మురళీ కృష్ణ, సంయిక్త సంచాలకులు కన్నబాబు, నాగేశ్వరరావు, ఉప సంచాలకులు నాగరాజారావు తదితరులు పాల్గొన్నారు. పలువురు ఉద్యోగులు నూతన సంచాలకురాలు నాగరాణిని కలిసి అభినందనలు తెలిపారు.

# కొట్టుకుపోయిన చెయ్యేరు డ్యామ్

కడప నవంబర్ 19, (న్యూస్ పల్సక)కడప జిల్లా రాజంపేట మండలం నందలూరు మండలం కొలత్తూరు చెయ్యేరు డ్యామ్ తెగిపోయింది. శుక్రవారం తెల్లవారుఘామున డ్యామ్ తెగడంతో భారీ ప్రాణ నష్టం తప్పింది. పదుల సంఖ్యలో గ్రామాలు జలమయమయ్యాయి. 30 ఏళ్ల నాటి చెయ్యేరు డ్యాం కొట్టుకుపోవడంతో గ్రామప్రజలు కొండపైకి ఎక్కారు. హెలికాప్టర్ సాయంకోసం ఎదురుచూసారు. నందలూరు మండలం లోని గుండ్లూరు, కొలత్తూరు తో పాటు పలు గ్రామాలు నీటిమునిగాయి. ఫించా డ్యాం నుండి ఉధృతంగా నీరు కిందకు రావడం తో తెల్లవారు ఝామున చెయ్యేరు డ్యాం కొట్టుకు పోయిందని అధికారులు నిర్ధారించారు జ అధికారులసాయం కోసం బాధితుల ఎదురు చూస్తున్నారు.

# జలదిగ్బంధంలో గ్రామాలు

చిత్తూరు నవంబర్ 19, (న్యూస్ పల్సక)చిత్తూరు జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు 540 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. 700 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. 1,300 గ్రామాల్లో అంధకారం అలుముకుంది. 170 చెరువులకు గండ్లు పడ్డాయి. కలవగుంట వద్ద ఉన్న ఎన్టీఆర్ జలాశయానికి భారీగా వరద నీరు చేరుతోంది. దీంతో అధికారులు 10 గేట్లు ఎత్తివేశారు. దిగువన ఉన్న శివాలయం నీట మునిగింది. ప్రహరీ గోడ కూలిపోయింది. గంగాధర్ నెల్లూరు మండలం సమీపంలోని నీవా నది బ్రిడ్జిపైకి వరద నీరు పొంగి ప్రవహిస్తోంది. పెనుమూరు మండలం, బలిజపల్లి రోడ్డు వరద ప్రవాహానికి కొట్టుకుపోవడంతో ఆ మార్గంలో రాకపోకలు స్తంభించాయి. వాల్మీకిపురం మండలం, చింతపర్తి వద్ద బాహుదానది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో గుంటి గంగమ్మ ఆలయం నీటమునిగింది. పెద్దతిప్ప సముద్రం మండలంలో ఉధృతంగా పెద్దేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో దిగువ పల్లికి రాకపోకలు స్తంభించాయి.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి

కౌతాళం నవంబర్ 19, ( విభారె) రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన బారి వర్షాలతో నష్టపోయిన రైతులను అందుకోవాలని మంత్రాలయం నియోజకవర్గం ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కరెడ్డి గారు సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారు అన్నారు వారు మండల కన్వీనర్ మాజీ రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ గోతులదోడ్డి ఉలిగయ్య తో కలిసి కౌతాళం మండలం లోని ఏరిగేరి గ్రామ సీనియర్ నాయకులు మాజీ యం పి టి సి సభ్యులు బసవరాజు గృహ ప్రవేశం కు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం బసవరాజు కుటుంబ సభ్యులు పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి గారి ని అతిధులను సన్మానించారు.అనంతరం పాలకుర్తి శ్రీనివాస్ రెడ్డి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న బారి వర్షాలతో నష్టపోయిన రైతులను అందుకోవాలని వర్షానికి తడిచిన వరి, మేరప, పత్తి పంటలను ప్రభుత్వమే కోనుగోలు చేసి రైతులను అందుకోవాలని వర్షానికి నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇచ్చి అందుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప దేని, జిల్లా కార్యదర్శి కోట్రేష్ గౌడ్, హల్వి సిద్దప్ప దేని, ఏరిగేరి రామలింగ, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శివ మూర్తి, సూగురు నాగేష్, ఏరిగేరి మాజీ సర్పంచ్ శేఖర్, గోతులదోడ్డి సర్పంచ్ లక్కే గోవింద్, మైనార్టీ జిల్లా కార్యదర్శి రహ్మాన్, యస్ సి సెల్ జిల్లా కార్యదర్శి సల్మాన్ రాజు, చిర్తపల్లి శివప్ప, నాగేష్, భీమేశ్వర, రమేష్,లవకూమర్,పల్లెపాడు వెంకటరెడ్డి, తెలుగు యువత కోళ్ళు ఫారం శ్రీరాములు, దుద్ది ఉసేని, విరేష్, డేవిడ్, ఈరన్న, మల్లి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇది రైతు సంఘాల విజయం

## రాయలసీమ సాగునీటి సాధన సమితి

నంద్యాల నవంబర్ 19, ( విభారె) నంద్యాల పట్టణంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథ రామిరెడ్డి శుక్రవారం నాడు ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ రోజు ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం వల్ల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. గురునానక్ జయంతి సందర్భంగా జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. మూడు నూతన వ్యవసాయ చట్టాలు రద్దు చేస్తు కేంద్ర ప్రభుత్వ చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నాం అని అన్నారు . రైతుసంఘాల భాగస్వామ్యం లేకుండా వ్యవసాయ రంగానికి సంబంధించిన విధానపరమైన నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వం తీసుకున్నది. ఈ చట్టాలకు అనేక రాష్ట్ర ప్రభుత్వాలు మద్దతు నిచ్చాయి. ఇలాంటి రైతు వ్యతిరేక చట్టాలను నిలువరించడంలో చైతన్యవంతమైన ఉత్తరాది రైతులు, రైతు సంఘాలు చేసిన పోరాటానికి అభినందనలు తెలియజేశారు . ఇది రైతు సంఘాలు విజయం సాధించారని అన్నారు. ఈ స్ఫూర్తితో రాయలసీమ రైతాంగం తమ ప్రాంత సమస్యల పోరాటానికి స్వచ్ఛందంగా సిద్దమౌతారని ఆశిస్తున్నాముఅని అన్నారు.

# అబ్కారీ దరఖాస్తులతోనే 1400 కోట్ల ఆదాయం

హైదరాబాద్, నవంబర్ 19, (న్యూస్ పల్స్)రాష్ట్రంలోని వైన్ షాపులకు వెల్లువలా దరఖాస్తులు వచ్చి పడ్డాయి. దరఖాస్తులకు ఆఖరి రోజైన గురువారం రాత్రి 11 గంటల వరకూ మొత్తం 65,456 దరఖాస్తులు వచ్చాయి. చివరి రోజు ఏకంగా దాదాపు 30 వేలకుపైగా దరఖాస్తులు దాఖలయ్యాయి. వాస్తవానికి సాయంత్రం 5 గంటల్లోపే గడువు ఉంది. అయితే దరఖాస్తుదారులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో అప్పటివరకు క్యూలో ఉన్నవారికి టోకెన్లు జారీ చేశారు. కేవలం దరఖాస్తుల ఆదాయమే ఈసారి సుమారు రూ.1,400 కోట్లు రానుంది. 2019లో 48 వేల దరఖాస్తులు రాగా, వాటి ద్వారా రూ.968.02 కోట్ల ఆదాయమే వచ్చింది.ప్రస్తుతం రాష్ట్రంలో 2,620 వైన్షాపులకు టెండర్లు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ షాపులను దక్కించుకునేందుకు చాలా మంది వ్యాపారులు పోటీ పడ్డారు. ఏపీలో మద్యం అధిక ధరల ఎఫెక్ట్ తెలంగాణ వైన్ షాపులపై పడినట్లు కనిపిస్తోంది. అక్కడి వ్యాపారులు కూడా చాలా మంది ఇక్కడ దరఖాస్తు చేసుకున్నారు. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లోనూ ఇది కనిపించింది. మరోవైపు వచ్చే రెండేళ్లలో ఎన్నికల కోలాహలం కూడా ఉండటంతో ఈసారి దుకాణాలకు పోటీ పెరిగినట్లు తెలుస్తోందిఇటు సరిహద్దు జిల్లాలైన ఖమ్మం, నల్గొండ, భద్రాద్రి కొత్తగూడెంలలోని వైన్ షాపులకు దరఖాస్తులు భారీగా వచ్చాయి. రాత్రి 8 గంటల వరకూ అత్యధికంగా ఖమ్మం జిల్లాలోని 122 దుకాణాలకు 6,084 (సగటున 49.87) దరఖాస్తులు వచ్చాయి. నల్గొండ జిల్లాలో 155 దుకాణాలకు 3,985.. భద్రాద్రి కొత్తగూడెంలో 88 దుకాణాలకు 3,699 దరఖాస్తులు వచ్చాయి.ఇక శనివారం జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో లాటరీ ద్వారా వైన్ షాపులను కేటాయించనున్నారు. దీనికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. అయితే, లాటరీలో ఎంపికైన తర్వాత ఎవరైనా ముందుకు రానట్లయితే వారికి 5 లక్షల జరిమానా విధించనున్నట్లు అధికారులు తెలిపారు.


# మీరు ఫుడ్ లవర్సా: అతిగా తినడం ప్రమాదకరమని మీకు తెలుసా?




మనం ఆరోగ్యంగా తినాలని చిన్నప్పటి నుంచి వింటూనే ఉంటాం. వారి ఆహారపు అలవాట్లు ఒకరి పోషణకు మరియు శరీర జీవితాన్ని పొడిగించడానికి సహాయపడతాయి. మనం మన శరీరానికి ఇచ్చే ఆహారం మన దైనందిన కార్యకలాపాలను అనేక విధాలుగా ప్రభావితం చేస్తుంది. ఆరోగ్యంతోపాటు మనం తీసుకునే ఆహారం కూడా మన ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది.మనం తినే ఆహారం మన శరీరానికి అవసరమైన సమాచారం మరియు ఇంధనాన్ని అందజేస్తుంది. శరీరానికి సరైన సమాచారం అందకపోతే, మన జీవక్రియ ప్రక్రియలు ప్రభావితం కావచ్చు మరియు మన ఆరోగ్యం క్షీణించవచ్చు. ఆరోగ్యకరమైన, చురుకైన మరియు సుదీర్ఘ జీవితాన్ని కొనసాగించడానికి, ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల ఆధారంగా మంచి పోషకాహారాన్ని తీసుకోవడం చాలా అవసరం.మన శరీరంలోకి ప్రవేశించిన ఆహారం నుండి పోషకాలు మన కణాలకు అవసరమైన విధులను నిర్వర్తించే సామర్థ్యాన్ని అందిస్తాయి. శరీరానికి సరైన పోషకాలను అందించడం వల్ల మీరు ఆరోగ్యకరమైన దశకు ఎదగడానికి సహాయపడుతుంది. మీ శరీరానికి ఇంధనం మరియు వ్యాధితో పోరాడటానికి ఆహారం ఒక మార్గంగా భావించండి.చక్కెర ఎక్కువగా తింటే మధుమేహం వస్తుందా? మధుమేహం గురించిన వాస్తవాలు మరియు అపోహలుచక్కెర ఎక్కువగా తింటే మధుమేహం వస్తుందా? మధుమేహం గురించిన వాస్తవాలు మరియు అపోహలుఅతిగా తినడం వల్ల మన ఆరోగ్యం చాలా రకాలుగా ప్రభావితం అవుతుంది. ఇది కడుపుకు అంతరాయం కలిగిస్తుంది మరియు శరీరం యొక్క మొత్తం నిర్మాణంలో మార్పులకు కారణమవుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ ఎండోక్రినాలజీ అండ్ మెటబాలిజంలో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, అతిగా తినడం వల్ల దుష్ప్రభావాలు ఉండవు, కానీ క్రమం తప్పకుండా చేస్తే అది మీ శరీర బరువు, కొవ్వు సాంద్రత మరియు రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. క్రమం తప్పకుండా అతిగా తినడం వల్ల కలిగే ఐదు దుష్ప్రభావాలు ఇక్కడ ఉన్నాయి.చివతిణష్ట్రబి ఒనీబబ: ఈ బేబీ సీడ్‌లో బరువు తగ్గడానికి ఫార్ములా ఉంది? ఆ ఫార్ములా ఏంటో తెలుసుకోవాలనుందా?చివతిణష్ట్రబి ఒనీబబ: ఈ బేబీ సీడ్‌లో బరువు తగ్గడానికి ఫార్ములా ఉంది? ఆ ఫార్ములా ఏంటో తెలుసుకోవాలనుందా?అతిగా తినడం వల్ల మీ జీర్ణక్రియ మందగిస్తుంది, ఇది మీ పొట్టలోని ఆహారాన్ని ఎక్కువసేపు ఉంచుతుంది మరియు శరీరంలో అదనపు కొవ్వు పేరుకుపోవడాన్ని ప్రోత్సహిస్తుంది. అవసరమైన దానికంటే ఎక్కువ పోషకాలను పొందడం వల్ల బరువు పెరగడం మరియు ఊబకాయం ఏర్పడవచ్చు.ఆతిజీఎవబివబ: బ్లడ్ షుగర్ తగ్గించే ఆయుర్వేద సింపుల్ మార్గాలు... ఇలా చేస్తే మధుమేహం భయం ఉండదు!ఆతిజీఎవబివబ: బ్లడ్ షుగర్ తగ్గించే ఆయుర్వేద సింపుల్ మార్గాలు... ఇలా చేస్తే మధుమేహం భయం ఉండదు!అతిగా తినడం వల్ల అధిక బరువు పెరుగుతుంది. ఊబకాయం టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుందని అమెరికన్ డయాబెటిస్ అసోసియేషన్ తెలిపింది.

క్రమం తప్పకుండా అతిగా తినడం వల్ల రక్తంలోని గ్లూకోజ్‌ని శక్తిగా మారుస్తుంది మరియు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం కష్టమవుతుంది. ఇది రక్త కణాలను అడ్డుకుంటుంది మరియు డయాబెటిస్ ప్రమాదాన్ని పెంచుతుంది.అతిగా తినడం వల్ల బద్ధకం మరియు మీ నిద్ర విధానాలపై ప్రభావం చూపుతుంది. అతిగా తినడం వల్ల కడుపు నొప్పి మరియు నిద్రకు ఇబ్బంది కలుగుతుంది.అతిగా తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఉంది. అతిగా తినడం వల్ల ఒత్తిడి హార్మోన్ విడుదల అవుతుంది, ఇది హృదయ స్పందన రేటు మరియు రక్తపోటును పెంచుతుంది. గుండె జబ్బులు ఉన్నవారు క్రమం తప్పకుండా అతిగా తింటే గుండెపోటు వచ్చే అవకాశం నాలుగు రెట్లు ఎక్కువ.శరీరంలో చాలా కేలరీలు జ్ఞాపకశక్తిని కోల్పోవడం మరియు మెంటల్ రిటార్డేషన్‌కు దారితీస్తాయి. అతిగా తినడం అనేది యూరోగనిలిన్ అనే హార్మోన్ ఉత్పత్తికి ఆటంకం కలిగిస్తుంది, ఇది మెదడు సంపూర్ణత్వం యొక్క సంకేతాలను ప్రసారం చేయడానికి సహాయపడుతుంది.× భోజనం చేసేటప్పుడు ఆహారంపై శ్రద్ధ వహించండి. చాలా మంది జాగ్రత్తగా తినకపోవడం వల్ల అతిగా తింటారు.× మెరుగ్గా జీర్ణం కావడానికి నెమ్మదిగా తినండి మరియు ఆహారాన్ని సరిగ్గా నమలండి.× ఎక్కువ సేపు నిండుగా ఉండేలా పీచు పదార్థాలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోండి.× ఆకలి హార్మోను గ్రెలిన్‌ను తగ్గించడానికి ప్రోటీన్‌లు అధికంగా ఉండే ఆహారాన్ని చేర్చండి.

# బాక్సాఫీస్ పోరులో అబ్బాయ్ -బాబాయ్.. ఎవరి హవా ఎంత?



అబ్బాయ్..బాబాయ్ మధ్య సంక్రాంతి వార్ దాదాపు ఖరారైందనేది ఇప్పటికి అప్ డేట్. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్-యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తోన్న పాన్ ఇండియా చిత్రం 'ఆర్ ఆర్ ఆర్' జనవరి 7న రిలీజ్ అవుతోంది. అలాగే పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతోన్న 'భీమ్లా నాయక్' జనవరి 12న ఖరారైంది. ఇద్దరు మెగా హీరోలు సంక్రాంతి బరిలో బాక్సాఫీస్ పోరుకు సిద్ధం కావడం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో అబ్బాయ్ కోసం బాబాయ్ వెనక్కి తగ్గుతాడని భావించినా దానికి విరుద్ధంగా రిలీజ్ డేట్ మార్చలేమని బాబాయ్ బరిలోకి దిగిపోయాడు.'భీమ్లా నాయక్' యూనిట్ ముందు రిలీజ్ తేదీని తొలగించినా..ఇటీవలే మరోసారి అధికారికంగా తేదీతో కొత్త ప్రకటన వెలువడడంతో క్లారిటీ వచ్చేసింది. దీంతో బాబాయ్ రేసులోనే ఉన్నారని తేలిపోయింది. సోషల్ మీడియా వేదికగా సరిగ్గా ఇదే అంశాన్ని డిబేట్ గా మార్చారు. ఇద్దరి మధ్యా చిచ్చు రేపే కామెంట్లతో హీటెక్కిస్తున్నారు. ఇతర హీరోలు అభిమానులు అబ్బాయ్..బాబాయ్ మధ్య క్లాష్ ని రాజకీయంగా టర్న్ తిప్పే ప్రయత్నం చేస్తుండడం బయటపడుతోంది.. అయితే ఇలాంటి కామెంట్లతో రిలీజ్ ప్లాన్ మారడం ఉండదు. ఇలా రెండు సినిమాలు పోటీ పడటాన్ని క్లాష్ గా చూడాల్సిన పనిలేదు.విషయం ఉన్న ఎలాంటి సినిమానైనా ప్రేక్షకులు అదరిస్తారు. రెండు సినిమాలకు ఐదు రోజుల గ్యాప్ ఎలాగూ ఉంది కాబట్టి పెద్ద సమస్య కాదు. ముందుగా 'ఆర్ ఆర్ ఆర్' రిలీజ్ అవుతోంది కాబట్టి ఆరు రోజుల పాటు 'ఆర్ ఆర్ ఆర్' హవా కొనసాగుతుంది. ఈ లోపు 'ఆర్ ఆర్ ఆర్' రాబట్టాల్సిందంతా రాబడుతుంది. ఈ చిత్రం పాన్ ఇండియా కేటగిరీలో దాదాపు 1000 కోట్లు పైగా వసూలు చేయాల్సి ఉంటుందని ఓ అంచనా.ఇక 'ఆర్.ఆర్.ఆర్' కేవలం ఏపీలోనే 100 కోట్ల టార్గెట్ తో బాక్సాఫీస్ ముందుకు వస్తుండగా.. 'భీమ్లా నాయక్' యావరేజ్ గా ఆడినా భారీ వసూళ్లను సాధిస్తుందన్న నమ్మకం వ్యక్తమవుతోంది. పవన్ సినిమాలో విషయం ఉంటే వంద కోట్ల టార్గెట్ చేరుకునేందుకు ఛాన్స్ ఉంటుందని అభిమానులు భావిస్తున్నారు. ఏపీలో టిక్కెట్టు రేట్ల లొల్లి లేకపోతే వందకోట్ల వసూళ్లు పవన్ కి కష్టమేమీ కాదు. సంక్రాంతి సినిమాల రాకకు ముందే టిక్కెట్ రేట్లు పెంచుతారనే ఆశావాహ ధృక్పథం పరిశ్రమ వర్గాల్లో ఉంది.

# ఉప్పెన బుచ్చి బాబు గుడ్ న్యూస్ చెప్పాడు



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ శిష్యుడు బుచ్చి బాబు దర్శకత్వంలో ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన 'ఉప్పెన' సినిమా ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. కరోనాతో అల్ల కల్లోలం అవుతున్న టాలీవడ్ కు ఉప్పెన సినిమా ఇచ్చిన సక్సెస్ జోష్ చిన్నదేం కాదు.జనాలు కరోనా భయం ఉన్నా కూడా కంటెంట్ బాగుంటే థియేటర్లకు వస్తారని ఆ సినిమా నిరూపించింది. గత ఏడాదిలోనే రావాల్సిన ఉప్పెన కరోనా వల్ల ఆలస్యం అయ్యింది. మంచి సమయంలో విడుదల అయిన ఉప్పెన వంద కోట్లకు పైగా రాబట్టింది. ఉప్పెన సినిమా సూపర్ హిట్ అయిన నేపథ్యంలో పలువురు నిర్మాతలు బుచ్చిబాబుకు అడ్వాన్స్ లు ఇచ్చేందుకు ముందుకు వచ్చారట.బుచ్చి బాబు తదుపరి సినిమా ఏంటీ అంటే అంతా ఒకే మాట చెప్తున్నారు... ఎన్టీఆర్ హీరోగా బుచ్చి బాబు దర్శకత్వంలో సినిమా రూపొందబోతుంది. ఆ సినిమా మరో రేంజ్ లో ఉంటుందని అభిమానులు ఆశిస్తున్నారు. గురువు సుకుమార్ ను మించిన శిష్యుడు బుచ్చి బాబు అంటూ అభిమానులు కామెంట్స్ చేస్తూ.. ఆయన చేయబోతున్న ఎన్టీఆర్ మూవీ ఖచ్చితంగా సూపర్ హిట్ అవుతుందని నమ్ముతున్నారు.అభిమానులు ఇంతగా చర్చించుకుంటున్నారు కాని ఇప్పటి వరకు బుచ్చి బాబు నుండి ఎలాంటి క్లారిటీ ఇన్ని రోజులు జరగలేదు. కాని తాజాగా ఒక ఇంటర్వ్యూలో మాత్ర ఆ విషయమై అనధికారికంగా క్లారిటీ ఇచ్చినట్లు అయ్యింది. తాను ఒక పెద్ద హీరోకు స్టోరీ లైన్ చెప్పాను. ఆయన ఓకే చెప్పాడు.. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ జరుగుతుందని చెప్పాడు. ఒక్కో సీన్ ను పదుల వర్షన్ ల్లో రాసుకుంటున్నట్లుగా కూడా చెప్పుకొచ్చాడు. ఇది ఎన్టీఆర్ అభిమానులకు ఖచ్చితంగా గుడ్ న్యూస్ అనడంలో సందేహం లేదు.పెద్ద హీరోతో సినిమా అంటూ బుచ్చి బాబు వ్యాఖ్యలు చేసిన సమయంలో మీరు చెప్పినా చెప్పకున్నా ఎన్టీఆర్ తో ఆ సినిమా ఉండబోతుందని మాకు తెలుసు అంటూ ఇంటర్వ్యూ చేసిన వ్యక్తి అన్న సమయంలో బుచ్చి బాబు ఆ వ్యాఖ్యలను ఖండించలేదు. అదే సమయంలో ఆ పెద్ద హీరో తో సినిమా కోసం ఒక ప్రాంతీయ కథను సిద్దం చేసినట్లుగా కూడా బుచ్చి బాబు చెప్పాడు. ఆయన మాటలను బట్టి చూస్తుంటే పాన్ ఇండియా సబ్జెక్ట్ కాదని తెలుస్తోంది.ఎన్టీఆర్ తో బుచ్చి బాబు సినిమా దాదాపుగా కన్ఫర్మ్ అయ్యింది. ప్రస్తుతం ఆర్ ఆర్ ఆర్ ప్రమోషన్స్ లో జాయిన్ అయ్యేందుకు సిద్దం అవుతున్న ఎన్టీఆర్ ఆ వెంటనే కొరటాల శివ దర్శకత్వంలో ఒక సినిమాను చేయబోతున్నట్లుగా అధికారిక ప్రకటన వచ్చింది. కొరటాల శివ సినిమా తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఒక సినిమాను ఎన్టీఆర్ సినిమా చేయాల్సి ఉంది. కనుక వచ్చే ఏడాది ద్వితీయార్థంకు గాని బుచ్చి బాబుకు అవకాశం దక్కక పోవచ్చు అంటున్నారు. ఈ సినిమా గురించిన అధికారిక ప్రకటన కూడా వచ్చే ఏడాదిలోనే వచ్చే అవకాశం ఉంది.

# అక్షరం పట్టిన ఆయుధం పేరే 'శ్యామ్ సింగ రాయ్'

నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం "శ్యామ్ సింగ రాయ్". 'టాక్సీవాలా' ఫేమ్ రాహుల్ సాంకృత్యన్ ఈ హై వోల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ ని తెరకెక్కిస్తున్నారు. క్రిస్మస్ సందర్భంగా తెలుగు తమిళం మలయాళం కన్నడ భాషల్లో డిసెంబర్ 24న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఇటీవలే ఫస్ట్ సింగిల్ 'రైజ్ ఆఫ్ శ్యామ్' ని విడుదల చేసి సినిమా ప్రమోషన్లను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో విడుదల చేయబడిన పోస్టర్స్ - గ్లిమ్స్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. తాజాగా టీజర్ ను రిలీజ్ చేసిన చిత్ర బృందం.. సినిమాపై అంచనాలను రెట్టింపు చేశారు.'శ్యామ్ సింగ రాయ్' తెలుగు టీజర్ ను హీరో నాని.. మలయాళ టీజర్ ను హీరోయిన్ నజ్రిమా.. కన్నడలో రక్షిత్ శెట్టి.. తమిళ్ టీజర్ ను శివ కార్తికేయన్ ఆవిష్కరించారు.




"అడిగే అండ లేదు..కలబడే కండ లేదని.. రక్షించాల్సిన దేవుడే రాక్షసుడిగా మారుతుంటే.. కాగితం కడుపు చీల్చుకు పుట్టి రాయడమే కాదు కాలరాయడం కూడా తెలుసని.. అక్షరం పట్టుకున్న ఆయుధం పేరే.." అంటూ వచ్చిన ఈ టీజర్ విశేషంగా ఆకట్టుకుంటోంది.1970స్ నాటి కలకత్తా నేపథ్యాన్ని ప్రస్తుత కాలానికి లింక్ చేస్తూ 'శ్యామ్ సింగ రాయ్' ని తెరకెక్కిస్తున్నారని అర్థం అవుతోంది. నాని ఇంతకు ముందెన్నడూ చూడని రెండు విభిన్నమైన క్యారెక్టర్ లో కనిపిస్తున్నారు. అందులో శ్యామ్ పాత్ర కలకత్తాలో విప్లవ భావాలు కలిగిన ఓ రచయిత అని.. ఆచారాల పేరుతో స్త్రీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించడమే కాకుండా తన ప్రజల తరపున నిలబడి శత్రువులతో పోరాడిన వ్యక్తి అని టీజర్ ని బట్టి తెలుస్తుంది. అలానే వాసు మోడరన్ యువకుడిగా కనిపిస్తున్నాడు.రెండు పాత్రలు కూడా ప్రజల కోసం ఫైట్ చేస్తున్నట్లు టీజర్ లో చూపించారు. శ్యామ్ సింగరాయ్ కు జోడిగా సాయి పల్లవి కనిపిస్తుంటే.. వాసు ప్రేయసిగా కృతి శెట్టి లిప్ లాక్ చేస్తూ కనిపించింది. మరి నాని రెండు పాత్రలకు మధ్య సంబంధం ఏంటనేది సినిమా చూసి తెలుసుకోవాల్సిందే. 'స్త్రీ ఎవరికి దాసి కాదు.. ఆఖరికి ఆ దేవుడికి కూడా.. ఖబడ్దార్' అంటూ బెంగాలీలో చెప్పే డైలాగ్ ఆకట్టుకుంటోంది. బెంగాలీ యువకుడి వస్త్రధారణలో నాని గెటప్ చాలా కొత్తగా ఉంది.'శ్యామ్ సింగ రాయ్' టీజర్ కు మిక్కీ జె మేయర్ సమకూర్చిన బ్యాగ్రౌండ్ స్కోర్.. సాను జాన్ వర్గేష్ విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. వీఎఫ్ఎక్స్ వర్క్ కు ఎక్కువ ప్రాధాన్యత ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద ఈ యాక్షన్ ప్యాక్డ్ టీజర్ ప్రేక్షకులను అలరించడంతో పాటుగా సినిమాపై అంచనాలను రెట్టింపు చేసిందనే చెప్పాలి. నిహారిక ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పైవెంకట్ బోయనపల్లిభారీబడ్జెట్‌తఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.సత్యదేవ్ జంగా ఈ చిత్రానికి కథ అందించారు. రవివర్మ యాక్షన్ కొరియోగ్రఫర్ గా.. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్ గా వర్క్ చేస్తున్నారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇందులో జిషు సేన్ గుప్తా - రాహుల్ రవీంద్రన్ - మురళీ శర్మ - అభినవ్ గోమటం - లీలా శాంసన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నాని కెరీర్ లోనే బిగ్గెస్ట్ మూవీగా వస్తున్న 'శ్యామ్ సింగ రాయ్' ఎలాంటి సంచలనాలు నమోదు చేస్తుందో చూడాలి.

# ఆర్‌సీబీకి బిగ్ షాక్.. అన్ని ఫార్మాట్లకు గుడ్ బై చెప్పిన ఏబీ డివిలియర్స్




దక్షిణాఫ్రికా క్రికెట్ దిగ్గజం, ఆర్సీబీ విధ్వంసకర ఆటగాడు ఏబి డివిలియర్స్ సంచలనం నిర్ణయం తీసుకున్నాడు. అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు గుడ్ బై చెప్పుతున్నట్లు డివిలియర్స్ శుక్రవారం ట్విటర్ వేదికగా ప్రకటించాడు. ఏబీ డివిలియర్స్ 2018లోనే అంతర్జాతీయ క్రికెట్‌కి రిటైర్మెంట్ ప్రకటించినా.. ఐపీఎల్ లాంటి విదేశీ లీగ్‌ల్లో ఆడుతున్నాడు. తన వయస్సు పై బడిందని? అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఏబీడీ తెలిపాడు. ఐపీఎల్‌లో గత కొన్నాళ్ల నుంచి ఆర్సీబీ తరుపున ఆడుతున్న మిస్టర్ 360.. భారత అభిమానుల్లో ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నాడు.ఈ క్రమంలో ఏబీడీ తీసుకున్న ఈ నిర్ణయం అభిమానులను షాక్‌కు గురిచేస్తోంది. చివరగా ఐపీఎల్-2021లో ఆడిన ఏబి డివిలియర్స్.. 2 అర్ధ సెంచరీలతో 313 పరుగులు సాధించాడు. దక్షిణాఫ్రికా తరఫున 114 టెస్టులు, 228 వన్డేలు, 78 టీ20 మ్యాచ్‌లు డివిలియర్స్ ఆడాడు."ఇది ఒక అద్భుతమైన ప్రయాణం. నేను అన్ని ఫార్మట్ల క్రికెట్ నుంచి రిటైర్ కావాలని నిర్ణయించుకున్నాను. పెరట్లో మా అన్నయ్యలతో మ్యాచ్ ఆడినప్పటి నుంచి మెదలు పెడితే, నేను స్వచ్ఛమైన ఆనందంతో, హద్దులేని ఉత్సాహంతో క్రికెట్ ఆడాను. ఇప్పుడు నా వయస్సు 37 ఏళ్లు దాటింది. ఈ వయస్సులో ఇదే సరైన నిర్ణయం. ఇన్నాళ్లు నాకు అండగా నిలిచిన అభిమానుల అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని డివిలియర్స్ ట్విట్టర్‌లో పేర్కొన్నాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190